# తరంగాలు

## రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

20 మార్చి 2025

సంపుటి : 265

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

ఫ్లోరిడా సముద్ర జలాల్లో దిగిన డ్రాగన్ క్రూ కాప్సూల్

వైద్య పరీక్షల కోసం తరలింపు

ఫ్లోరిడా,

ఇన్నాళ్లుగా యావత్ ప్రపంచం ఎదుర్కొన్న ఉత్కంఠకు శుభం కార్డు పడింది. 9 నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ సురక్షితంగా భూమి మీద దిగారు. భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3.27 గంటల సమయంలో వారు ప్రయాణిస్తున్న డ్రాగన్ క్రూ కాప్సూల్ ఫ్లోరిడా తీరానికి సమీపంలోని సముద్రజలాల్లో పారాషూట్‌ల సాయంతో సురక్షితంగా దిగింది. సునీతా, బుచ్‌లతో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు కూడా వచ్చారు

-మిగతా 2 లో




# తెలంగాణ బడ్జెట్

# రూ.3,04,965 కోట్లు




- ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్
- అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టితో కేటాయింపులు
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మహాలక్ష్మి పథకం కింద రూ.5,005 కోట్లు
- మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు
- మద్యం ఆదాయంతోనే చక్కబెట్టే యత్నాలు
- రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క

## పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం

హైదరాబాద్,

ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే....అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా

-మిగతా 2 లో



## హైకోర్టులో సీఎం రేవంత్, కేటీఆర్‌ల కు ఊరట

➤ఇరు నేతలపై నమోదైన కేసుల కొట్టివేత

హైదరాబాద్,

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 2020 మార్చిలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. జన్వాడ ప్రాంతంలో డ్రోన్ ఎగురవేశారంటూ రేవంత్ రెడ్డి సహా మరికొందరిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. అదే సమయంలో, పోలీసులు రేవంత్ రెడ్డిని అరెస్ట్

-మిగతా 2 లో



## ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది


అంకెలు ఎందుకు ఆగమయ్యాయో చెప్పు

బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కేటీఆర్

హైదరాబాద్,

ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు.మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది.

-మిగతా 2 లో



## రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారింది

అనర్హులకే బిపిఎల్ ప్రయోజనాలు

సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,

రేషన్ కార్డుల అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారిందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హులకు రేషన్ కార్డులు అందడం లేదని సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

-మిగతా 2 లో



## ఎస్సీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతున్నాం

- ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం
- సీఎం రేవంత్‌ను సన్మానించిన మాదిగ సంఘాలు
- సుప్రీం తీర్పును తొలిసారిగా అమలు చేసిందే తెలంగాణ
- సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,


ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2 నిముషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ

-మిగతా 2 లో

## అబద్ధాలతో నిండిన బడ్జెట్

వాస్తవ విరుద్ధంగా కేటాయింపులు

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్,

తెలంగాణ బడ్జెట్‌పై మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు మేలు చేసేలా కాకుండా, పూర్తిగా అబద్దాలతో నిండిన బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రసంగాన్ని విమర్శిస్తూ, అది బడ్జెట్ ప్రసంగంలా కాకుండా రాజకీయ ప్రసంగంలా మారిపోయిందని

-మిగతా 2 లో

## పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట



గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు

అస్సోంలో రూ. 10,601 కోట్ల పెట్టుబడితోయూరియా కాంప్లెక్స్

మహారాష్ట్రలో ఆరులైన్‌ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం

కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ,

పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేం ద మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

-మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు

(మొదటి తరువాయి)

కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనుకుంటున్న ఫ్యూచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే కేటాయిచడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయంలో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం. తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు– కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు– ఉందన్నారు. ఇక, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెడుతూ..డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో మహిళకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద బస్సులో ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మహిళలకు రూ.5,005 కోట్లు– ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 433 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకుంటు న్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు. ఇక, మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో కూడా దేశంలోనే అత్యధిక శాతం మన రాష్ట్రమే అవకాశాలు కల్పిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్నిగ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు– చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఓఆర్ఆర్ ఫేజ్–2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్–2 ద్వారా హెచ్ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు– కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం–నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ–లో ఏఐ సిటీ–, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ–, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ–, ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఎఫ్‌సీడీఏ పర్యవేక్షిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులిలా ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖ– రూ.31,605 కోట్లు, వ్యవసాయశాఖ– రూ.24,439 కోట్లు, విద్యాశాఖ– రూ.23,108కోట్లు,మహిళా శిశు సంక్షేమశాకు రూ.2,862 కోట్లు,పశు సంవర్ధకశాఖ– రూ.1,674 కోట్లు,పౌరసరఫరాల శాఖ– రూ.5,734కోట్లు,కార్మికశాఖకు రూ.900 కోట్లు,ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమం– రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం 11,405 కోట్లు కేటాయించారు. ఇకపోతే చేనేత రంగానికి– రూ.371 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ– రూ.3,591 కోట్లు, పరిశ్రమలశాఖ– రూ.3,527 కోట్లు, ఐటీ–రంగం– రూ.774 కోట్లు, విద్యుత్ రంగం– రూ.21,221 కోట్లు, వైద్య రంగం– రూ.12,393 కోట్లు,పురపాలక రంగం– రూ.17,677 కోట్లు,నీటి పారుదలశాఖ– రూ.23,373 కోట్లు,రోడ్లు, భవనాల శాఖ– రూ.5,907 కోట్లు,పర్యాటక రంగం– రూ.775 కోట్లు,క్రీడలు– రూ.465 కోట్లు,అటవీ, పర్యావరణం– రూ.1,023 కోట్లు, దేవాదాయశాఖ– రూ.190 కోట్లు కేటాయించారు. ఆరు గ్యారంటీలకు– రూ.56,084 కోట్లు, రైతు భరోసా– రూ.18వేల కోట్లు,చేయూత పింఛన్లు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు,గృహజ్యోతి– రూ.2,080 కోట్లు,సన్నాలకు బోనస్ రూ.1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ– రూ.1,143 కోట్లు,గ్యాస్ సిలిండర్ రాయితీ– రూ.723 కోట్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా– రూ.600 కోట్లు,రాజీవ్ యువ వికాసం– రూ.6వేలకోట్లు,ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించారు.

# ఎస్సీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతున్నాం

(మొదటి తరువాయి)

అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ– ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారని అన్నారు. మీకు సహనం ఎక్కువ.. పదేళ్లు వేచి చూశారు.. నాకు అవకాశం ఇచ్చారు.. సుప్రీం కోర్టులో కేసులు వాయిదా పడుతున్నాయి.. అందుకే నేనే మంచి అడ్వకేట్ నీ పెట్టీ– పంపిన.. మందకృష్ణతో నాకేం విభేదం లేదు.. కానీ ఆయన నా కంటే... కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదు.. మీ జాతికి న్యాయం చేయాలని అనుకున్న.. బిల్లుకు ప్రాసెస్ ఉంటది.. అందుకే పకడ్బందీగా చేశాం.బిల్లు అమల్లోకి వచ్చేంత వరకు నోటిఫికేషన్ ఇవ్వను అని చెప్పినా.. ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.. పదేళ్లు నాతో జాతి నడుస్తుంది.. పొలం కాడా మీకు.. మాకే కదా సంబంధం.. మార్చిపోతమా.. ఓయూ కి వీసీ ఇచ్చినా.. బాసర ఐఐఐటీకి వీసీగా మాదిగకు అవకాశం ఇచ్చాం.. ఉస్మానియా ప్రిన్సిపాల్ మాదిగ నీ వేశాం.. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మన అమ్మాయే.. మా వాళ్ళను పక్కన పెట్టీ కూడా మీకు అవకాశం ఇచ్చిన.. మీకు అన్యాయం అయ్యింది అని.. అవకాశం ఇచ్చాం..ఇవాళ్టి తో ఐపోలేదు. నేను ఉన్నంత వరకు మీ వాడే కుర్చీలో ఉన్నాడు అనుకోండి.. నాకు పేరు తప్పా.. ఇంకేం ఆలోచన లేదు.. చిలక్కి చెప్పినట్టు– చెప్పినా.. చింత స్వామి నాకు కాలేజి నుండి తెలుసు.. ఆవేశం తగ్గించి..ఆలోచన పెంచుకోండి. బుడగ జంగాలు ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది.. కొంత ఆలస్యం అవ్వచ్చు..ఓపిక గా ఉండండి.. మీరు ఎవ్వరితో కొట్లాడకండి.. మీకేం కావాలో చేయాలో చేయడానికి మేము ఉన్నాం. ఇకపై వరుసగా నోటిఫికేషన్ లు.. పిల్లల్ని చదివించండి.. రాహుల్ గాంధీ కోసం ఓ సభ పెట్టండి.. మీరు ధర్మ యుద్ధం సభ పెట్టినప్పుడు నేను అండగా ఉన్న.. మీరు కూడా అండగా ఉండండి.. అభినందన కంటే గాంధీ కుటు–ంబానికి ఏం కావాలి అని ఉండదు‘ అని సీఎం రేవంత్ అన్నారు.

# ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

(మొదటి తరువాయి)

రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు– అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటు–క పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ– కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు– ఉందని కేటీ–ఆర్ పేర్కొన్నారు. తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు– పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అయితది అని కేటీఆర్ మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో తెలంగాణ ఆడబిడ్డకు తీరని అన్యాయం చేశారని ఆయన అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ–లు గోవిందా అని అర్థమైందని పేర్కొన్నారు. ఏడాది దాటిన ఉద్యోగాల ఊసే లేదని.. బిఆర్ఎస్ హయాంలో వచ్చిన నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లు– కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.4వేలు పెన్షన్లు ఇస్తామన్న పాతరేశారని మండిపడ్డారు. కులగణన సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎజెండా నెరవేర్చాల్సిన సమయం 40 శాతం గడిచిపోయిందని గుర్తు చేశారు. ప్రభుత్వం అందమే సక్కగా లేదు కానీ.. అందాల పోటీ–లు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. రంకెలు కాదు రేవంత్ రెడ్డి.. అంకెలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు. ఆకాశం నుంచి బడ్జెట్ పాతాళానికి పడిపోతుందని.. పాలన చేతకాని ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

# అబద్ధాలతో నిండిన బడ్జెట్

(మొదటి తరువాయి)

అన్నారు. హరీష్ రావు ప్రకారం, బడ్జెట్‌లో పేర్కొన్న అనేక విషయాలు నిజాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా, వడ్డీ లేని రుణాల విషయాన్ని ప్రస్తావిస్తూ, కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నది పూర్తిగా అబద్ధమని, అసలు వాస్తవం ఏమిటంటే 5 లక్షల రూపాయల వరకు మాత్రమే వడ్డీ లేని రుణం అందుబాటు–లో ఉందని తెలిపారు. అలానే, స్టిచింగ్ చార్జీల విషయంలో కూడా ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రకటించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.75 మాత్రమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్న విమర్శను ఖండించిన హరీష్ రావు, తమ హయాంలో 20 లక్షల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇది ప్రభుత్వ రికార్డుల ద్వారా స్పష్టమవుతోందన్నారు. హరీష్ రావు మహాలక్ష్మి పథకాన్ని ప్రస్తావిస్తూ, బడ్జెట్‌లో మహిళలకు రూ.2,500 ఇవ్వబోతున్నామని చెప్పినా, అసలు దీనిపై ఎలాంటి స్పష్టత లేదని అన్నారు. అంతేగాక, ఈ బడ్జెట్‌లో అందాల పోటీ–ల కోసం రూ.250 కోట్లు– కేటాయించారని ఎద్దేవా చేశారు. పింఛన్లను రూ.4,000 చేయలేదని, అలాగే లక్ష మంది లబ్ధిదారులను తొలగించారని హరీష్ రావు ఆరోపించారు. అదేవిధంగా, ప్రభుత్వం రైతులకు పూర్తిగా రుణమాఫీ చేశామని చెప్పినా, వాస్తవానికి ఎక్కడా అమలు చేయలేదని తెలిపారు.హరీష్ రావు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, రాష్ట్ర స్థూల ఉత్పత్తి తగ్గిపోయిందని, ప్రభుత్వం దివాళా తీసినట్టు–గా ఉందని విమర్శించారు. మద్యం ఆదాయం ద్వారా రాష్ట్రానికి రూ.50,000 కోట్లు వస్తున్నాయని చెప్పిన హరీష్ రావు, తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చేస్తారా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారింది

తలసరి ఆదాయం పెరుగుతుందని చెప్పే రాష్ట్రాలు కూడా బీపీఎల్ కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని చెబుతాయని ధర్మాసనం పేర్కొంది. పేదలకు న్యాయం చేస్తున్నామని చెప్పుకునేందుకే రాష్ట్రాలు రేషన్ కార్డుల లెక్కలు చెబుతున్నాయని.. వాస్తవానికి మాత్రం పేదలకు రేషన్ ఫలాలు అందడం లేదని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అనర్హులే ఎక్కువగా బీపీఎల్ ప్రయోజనాలు పొందుతున్నారని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల రేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది.

# క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

(మొదటి తరువాయి)

తొలుత సునీతా, బుచ్‌ను నాసా సిబ్బంది జాగ్రత్తగా క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు. అనంతరం వారిని వైద్య పరీక్షల కోసం స్ట్రెచ్చర్లపై తరలించారు. ఐఎస్ఎస్‌లోని సూక్ష్మస్థాయి గురుత్వాకర్షణ శక్తిలో ఎక్కువ సమయం గడిపినందుకు ఇద్దరు వ్యోమగాములు బలహీనంగా మారారని నిపుణులు చెబుతున్నారు. కండరాలు క్షీణించడం, సరిగా నిలబడలేక బ్యాలెన్స్ కోల్పోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ఇక సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించి 2013లో వచ్చిన హాలీవుడ్ మూవీ గ్రావిటీ– సినిమాకు గుర్తుకుతెచ్చింది. 2013లో హాలీవుడ్ నుంచి వచ్చిన సైన్స్ ఫిక్షన్ చిత్రం గ్రావిటీ. ఈ సినిమాలో హాలీవుడ్ హీరోయిన్ సాండ్రా బుల్లక్ కథానాయికగా నటించగా.. అల్ఫోన్సో కారోన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా క్లైమాక్స్‌లో సాండ్రా బుల్లక్ అంతరిక్షం నుంచి భూమికి ల్యాండ్ అయిన సన్నివేశం ప్రస్తుతం సునీత విలియమ్స్ ల్యాండింగ్‌ను గుర్తుకుతెస్తుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక ప్రాథమిక వైద్య పరీక్షల అనంతరం వారిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలిస్తారు. అక్కడ కొన్ని రోజుల పాటు వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిశితంగా గమనిస్తారు. వ్యోమగాముల ఆరోగ్య పరిస్థితిని నాసా వైద్యులు క్షుణ్ణంగా పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాకే కుటుంబ సభ్యులు వారిని కలుసుకునేందుకు అనుమతిస్తారు. ఇక అంతరిక్షంలో వ్యోమగాముల అనుభవాలను కూడా నాసా రికార్డు చేయనుంది. సుదీర్ఘకాలం అంతరిక్షంలో ఉన్న సమయంలో ఎదురైన సవాళ్లు, అనుభవాలు వంటివన్నీ తెలుసుకుని నాసా అధికారులు రికార్డు చేసుకుంటారు. చివరిగా వ్యోమగాములను తమ కుటుంబసభ్యులను కలుసుకునేందుకు అనుమతి ఇస్తారు. భూమ్మీదకు వచ్చాక తాను ముందుగా కుటుంబసభ్యులతో పాటు పెంపుడు శు నకాలను కూడా చూడాలనుకుంటున్నట్టు– సునీతా విలియమ్స్ ఇటీవల పేర్కొన్నారు. గతేడాది బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో ఎనిమిది రోజుల అంతరిక్ష యాత్ర కోసం వెళ్లిన ఇద్దరు వ్యోమగాముల సాంకేతిక సమస్యల కారణంగా అక్కడే తొమ్మిది నెలల పాటు– చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.

# హైకోర్టులో సీఎం రేవంత్, కేటీఆర్‌ల కు ఊరట

(మొదటి తరువాయి)

చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఈ కేసును ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టులో వాదిస్తూ, జన్వాడ ఏరియా నిషిద్ధ ప్రాంతం కాదని స్పష్టం చేశారు. పోలీసులు అనవసరంగా ఈ కేసును నమోదు చేశారని తెలిపారు. పైగా, ఈ కేసులో రేవంత్ రెడ్డిపై తప్పుడు సెక్షన్లు ప్రయోగించారని వాదించారు. ప్రభుత్వ అభిప్రాయాన్ని వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కూడా, డ్రోన్ ఎగురవేసిన ప్రాంతం నిషిద్ధ జాబితాలో లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తరఫు వాదనలను పరిశీలించిన హైకోర్టు, 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి అనుకూలమైన తీర్పు లభించిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. కేసు కొట్టివేతతో, 2020లో నమోదైన వివాదం ముగిసినట్టయింది. ఇకపోతే మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పై నమోదైన కేసును కూడా హైకోర్టు కొట్టివేసింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసుపై విచారణ జరిపిన హైకోర్టు, ఇరువురి వాదనలు పరిశీలించి ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ కేటీఆర్‌పై కేసు నమోదు జరిగింది. ఈ వ్యవహారంపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఈ కేసులో సరైన ఆధారాలు లేవని, రాజకీయ కోణంలో దీనిని చూచితే సబబుగా ఉండదని కేటీ–ఆర్ తరఫు న్యాయవాదులు కోర్టులో వాదించారు. హైకోర్టు విచారణ సందర్భంగా, ఇరువురి వాదనలను పరిగణనలోకి తీసుకుంది. కేసు నమోదైన తరహా, అందులో పేర్కొన్న సెక్షన్లను సమీక్షించిన తర్వాత, ఈ కేసును కొనసాగించాల్సిన అవసరం లేదని హైకోర్టు తేల్చింది. దీంతో, సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో కేటీఆర్‌కు ఊరట లభించింది.

# పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

(మొదటి తరువాయి)

దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు– దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా–యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు. పగోట్‌ను మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధానించడానికి రూ.4,500 కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్–కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని పేర్కొన్నారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు వెల్లడించారు.ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# హామీల అమలుపై చిల్లర ప్రకటనలు తగదు..!





**-పైలట్ గ్రామంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి**
**-నాలుగు గోడల మధ్య ఉండి విమర్శలు చేయడం కాదు**
**-క్షేత్రస్థాయిలో పర్యటించి నిజానిజాలు తెలుసుకుంటే మంచిది**
**-వెంకట్రావుపల్లె ఇందిరమ్మ ఇళ్ల అభివృద్ధి పనులను పరిశీలించిన ఇల్లంద మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**

**వర్ధన్నపేట,19 మార్చి,తరంగాలు:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉరికో ఇళ్లు కూడా కట్టని పాలకులు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏడాది పాలన లోపే రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో ప్రారంభిస్తే ఓర్వలేక పిచ్చి కూతలు కూయడం సిగ్గుచేటని ఇల్లంద మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. బుధవారం మండలంలోని వెంకట్రావెపల్లె గ్రామంలో ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పనులను మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్ర ఆర్ధిక పరిస్థితులు ఎలా ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ప్రతి ఒక్కటి అమలు చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నదని అన్నారు.గత ప్రభుత్వం పాలనలో పార్టీ ప్రతిపాదికన జరిగిన విధంగా లబ్దిదారుల ఎంపిక చేయకుండా గ్రామంలో అర్హులైన వారికి పార్టీలకు అతీతంగా చేసి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి నిరూపించుకున్న విషయాన్ని ప్రతిపక్షాలు మరిచిపోయి విమర్శలు చేయడం తగదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా మండలంలో పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న వెంకట్రావుపల్లి గ్రామంలో మొత్తం 25 ఇండ్లు మంజూరు కాగా అందులో ఇప్పటికే 12 మంది లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారని మిగతా 13 మంది త్వరలో వారు నిర్ణయించుకున్న ముహుర్తానాకి పనులు ప్రారంభిచుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు వెంకటయ్య తెలిపారు.అంతే కాకుండా గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉపాధి హామీ కూలీలకు ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా గ్రామంలో అర్హులైన 20 మంది లబ్దిదారులను ఎంపిక చేసి ఇప్పటికే వారి ఖాతాల్లో మొదటి దఫా నిధులు జమ చేయడం జరిగిందని అన్నారు. గ్రామంలో రేషన్ కార్డుల అంశంలో నమోదు చేసిన ప్రతి ఒక్కరికి అర్హత సర్టిఫికెట్లు జారీ అయ్యాయని అయితే ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో కార్డులో జారీలో కొంత ఆలస్యం జరిగిందని అన్నారు.అయితే ఈ అంశాన్ని గత 10 ఏడ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వ నాయకులు, ఆ పార్టీ పత్రిక చిల్లర విమర్శలు చేయడం తగదని అన్నారు. సామాన్యులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకొనే, క్రమంలో పని చేస్తున్న క్రమంలో ఓర్వలేక ప్రజలను తప్పుదారి పట్టించే క్రమంలో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తూ కుట్ర రాజకీయాలకు పూనుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైన పేర్కొన్న అంశాల్లో ప్రతిపక్షాలకు ఎలాంటి అనుమానాలు,ఆపోహలు ఉన్నా గ్రామంలోకి వచ్చి స్వయంగా తెలుసుకుని విమర్శలు చేస్తే బాగుంటుందని అవసరమైతే అధికారిక వివరాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నామని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు పోశాల వెంకన్న, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ నాయకులు తూళ్ల రవి, ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్, ఇల్లంద రాజరాజేశ్వర స్వామి ఆలయ చైర్మన్ మైదం బుచ్చిమల్లు , గుంటి కుమారస్వామి, మరుపట్ల సాయికుమార్,గొలుసుల మహేందర్,చిన్నాల దేవేందర్,బండ సరిత, గొట్టం చిరంజీవి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు బండారు వెంకటమ్మ కుటుంబీకులను పరామర్శించిన తాజామాజీ సర్పంచ్ గనగాని మాధవి మల్లేష్ గౌడ్

**-బూడిద బిక్షమయ్య గౌడ్ ఆర్థిక సహకారంతో సహాయం అందచేసిన మాధవి మల్లేష్ గౌడ్**



**ఆలేరు ఆర్సీ, మార్చి 19(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో బండారు రామనర్సయ్య తల్లి బండారు వెంకటమ్మ అనారోగ్యంతో మరణించినించారు. వారి కుటుంబాన్ని తాజా మాజీ సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ పరామర్శించి ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ సహకారంతో వారి కుటుంబానికి ?5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగుల యయాతి రాజు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల యాదగిరి యాదవ్, తాజామాజీ ఉప సర్పంచ్ ఎర్ర శోభ వెంకట్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు మక్తాల నర్సయ్య గౌడ్,మక్తాల స్వామి గౌడ్, ఎల్లబోయిన గోపాల్ ముదిరాజ్, కోల నర్సయ్య గౌడ్,మక్తాల శ్రీశైలం గౌడ్, నరాముల శ్రీను యాదవ్, జక్కు సంపత్ రెడ్డి, నాగుల రవి యాదవ్,ఎల్లబోయిన యాదయ్య ముదిరాజ్, ఎల్లబోయిన కృష్ణ ముదిరాజ్, ఎర్ర ఎలేందర్ రెడ్డి, కోల గణేష్ గౌడ్, మక్తాల నరేష్ గౌడ్, ఎర్ర మహేందర్ రెడ్డి, నాగుల యాదగిరి యాదవ్, ఇంద్రాల ఎల్లయ్య, ఏనుతుల జాంగిర్, ఏనుతుల నరసింహ, ఏనుతుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణ పేద యువతకు రాజీవ్ యువ వికాస్ పథకం వర్తింపచేయాలి

**- రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఎలిమినేటి సుమన్ రెడ్డి**



**ఆలేరు ఆర్సీ, మార్చి 19(తరంగాలు):** రెడ్డి సంఘాల ఐక్యవేదిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అగ్రవర్ణ కులాల్లోని పేద యువతకు కూడా వర్తింపచేయాలని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఎలిమినేటి సుమన్ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో భాగంగా 5 లక్షల మంది యువతకు రూ .16 వేల కోట్లతో చేపడుతున్నరు. అయితే ఈ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అగ్రవర్ణ కులాల్లోని పేద యువతకు అవకాశం కల్పించక పోవడంతో తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారు. కులాలతో సంబంధం లేకుండా పేదరికమే లక్ష్యంగా ఏర్పాటు చేయాల్సిన యువ వికాస పథకాన్ని కులం పేరుతో అగ్రవర్ణ పేదలను పక్కకు పెట్టడం ఇది తీవ్ర నిరాశకు గురి చేస్తుందని ఎలిమినేటి సుమన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణ కులాల్లో పుట్టిన ప్రతి ఒక్కరు ధనవంతులు కారని అందులో ఉన్న పేద యువతకు,నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదంటే అగ్రవర్ణ పేద కులాల్లోని నిరుద్యోగ యువత నిరాశ, నిస్పృహాలకు గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. గత పది రోజుల క్రితమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ జిల్లాకు చెందిన చంద్రశేఖర్ రెడ్డి అనే అగ్రవర్ణ పేద యువకుడు ఉద్యోగం కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో ఇద్దరు పిల్లలతో సహా భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే అని అన్నారు. ఈ సంఘటన ఒకటి చాలు అగ్రవర్ణ కులాల్లో కూడా పేద యువత, నిరుద్యోగులు ఉన్నారని తెలపడానికి నిదర్శనం అని అన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అగ్రవర్ణ పేదలను కూడా దృష్టిలో ఉంచుకొని ఆ నిరుద్యోగ యువతకు కూడా రాజీవ్ యువ వికాస్ పథకంలో వారిని కూడా భాగస్వామ్యులు చేస్తూ ఆ పథకాన్ని వర్తింపచేయాలని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఎలిమినేటి సుమన్ రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే అగ్రవర్ణ కులాల్లోని నిరుద్యోగ యువతను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరింస్తున్నము అని రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్యవేదిక యూత్ అధ్యక్షులు ఎలిమినేటి సుమన్ రెడ్డి అన్నారు.

# ఘనంగా మల్లు స్వరాజ్యం3వ వర్ధంతి వేడుకలు



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 19,(తరంగాలు ):** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి జఫర్గడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎండి షబానా ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వెట్టిచాకిరీ నశించాలి దున్నేవానికి భూమి కావాలని,నైజాం నవాబు గద్దె దిగాలనే నినాదాలతో సాగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో కీలక పాత్ర వహించారని అన్నారు.12 సంవత్సరాల వయసులోనే తుపాకీ చేత పట్టి నైజాం నవాబు రజాకార్లకు వ్యతిరేకంగా విరోచిత పోరాటం చేసిన వీర వనిత మల్లు స్వరాజ్యం అని అన్నారు ఆ పోరాట ఫలితంగానే తెలంగాణలో నాలుగు వేల మంది వీరమరణం పొందారు.మూడు వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయి.పది లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేశారు.భూస్వాముల భూములు,గడీలు ప్రజల స్వాధీన మైనవి.వెట్టిచాకిరీ రద్దయింది.వ్యవసాయ కూలి రేట్లు పెంచబడ్డాయని అన్నారు.అణగారిన వర్గాల హక్కుల గొంతుకగా నిలిచారు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు శోభ,కవిత, కోమల,భారత, లక్ష్మి, రజిత,సునీత, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి




**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 19, (తరంగాలు):** విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉండి పదవ తరగతి పరీక్షలు రాయాలని తమ్మడపల్లి -జి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతారామయ్య సూచించారు.బుధవారం జడ్పీహెచ్ ఎస్ తమ్మడపల్లి -జీ ఉన్నతపాఠశాలలో 9వ.తరగతి విద్యార్థులు 10వ.తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగ హెచ్ ఎం మాట్లాడుచూ ఈ నెల 21 నుండి జరుగబోయే పరీక్షలను విద్యార్థులు బాగా రాయాలని,,జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే 10వ.తరగతి పరీక్షలు మొదటి అడుగు అని వివరించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికావద్దని, రోజు 15 నిమిషములు ధ్యానం చేయాలని కోరారు. పరీక్షలపై పలు సూచనలను,సలహాలను ఉపాధ్యాయులు విద్యార్దులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 10వ. తరగతి విద్యార్థిని విద్యార్థులు పాఠశాలతో గల తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కనీళ్ళపర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరావు,ఆరోగ్యరెడ్డి, సంపత్ కుమార్ ,సురేష్ ,రవీందర్ రెడ్డి,ఉమామహేశ్వరీ,శ్రీధర్ పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**-ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.**



**గణపురం మార్చి 19 తరంగాలు:** గణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులై సహచర విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకోవడానికి వారికి అనుభవ పూర్వకంగా తెలుస్తుందని వారు ఉపాధ్యాయులు చెప్పే విషయాలు క్రమశిక్షణతో నేర్చుకోవాలని ఎటువంటి అల్లరి పనులు చేయకూడదని వారికి అనుభవపూర్వకంగా తెలుస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ ఈ సందర్భంగా అన్నారు. స్వయం పరిపాలనలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం గా ఎండి రిజ్వాన్ , ఆర్ అక్షయ ఉపాధ్యాయులుగా ఎస్ కే తస్లీమా, ఎస్ కే రుబీనా, తన్విక, ఎస్ కే తస్బీన్, హర్షిత్, మణిరతన్ ,సంతోష్ శృతి ,సిరి చందన ,పీఈటిగా రమ్య, అటెండర్ గా సిద్దార్థ్ వ్యవహరించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే కుమారస్వామి, జి దేవేంద్ర ,కే జలంధర్ ,ఎం శ్రీధర్,డి చంద్రమౌళి ,జి స్వర్ణలత, జి అనూష లు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# పాఠశాలలో ఎగ్జామ్ కిట్స్ పంపిణీ




**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 19, (తరంగాలు):** మండలంలోని మండలంలోని కునూరు గ్రామంలో గతంలో పాఠశాలలో పనిచేసి పదవి విరమణ పొందిన ఆంగ్ల ఉపాధ్యాయులు సీర్లంచ రాజేందర్ పదవ తరగతి పరీక్షలు రాయడానికి వెళ్లే 54 మంది విద్యార్థినీ విద్యార్థులకు 15,000 విలువ గల ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రాజేందర్ ధన్యవాదాలు తెలుపుతూ సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇటీవలే బదిలీ అయిన ఆంగ్ల ఉపాధ్యాయులు అనీల్ కి వీడ్కోలు పలికారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

**కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత ఆర్థిక సహకారంతో పరీక్ష ప్యాడ్ల పంపిణీ**



**మార్చ్ 19, (తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు కొప్పుల హరిదిప్ రెడ్డి సహకారంతో పరీక్ష ప్యాడ్ లను కూరెళ్ళ బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్ ఆధ్వర్యంలో పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్, జిల్లా నాయకుడు ఉప్పల నరసింహ, నాయకులు మోతే నందా రెడ్డి, భాష బోయిన యాదమల్లయ్య, యువజన నాయకులు నిమ్మనగోటి నవీన్, బుర్ర సాయికుమార్,ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సిపిఎం ఆర్థిక సాయం



**ఆలేరు ఆర్సీ, మార్చి 19(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన సిపిఎం సీనియర్ కార్యకర్త రాగటి ఆదినారాయణ గౌడ్, ఇటీవల మృతి చెందాడు, మృతుని కుటుంబానికి, సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి, సంతాపాన్ని సానుభూతిని తెలిపి, ఆదినారాయణ గౌడ్ చిత్రపటానికి జోహార్ అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, మండల కార్యదర్శి వేముల బిక్షం, గ్రామ శాఖ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, నాయకులు చెరుకు మల్లేశం గౌడ్, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, కందడి వెంకట్ రెడ్డి, రాగటి నరసింహ గౌడ్, రచ్చ బిక్షపతి, సీనియర్ జర్నలిస్ట్ ఎలిమినేటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కి శ్రీ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందచేత



**ఆలేరు ఆర్సీ, మార్చి 19(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడి శ్రీ తిరుమలనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కి ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు మాజీ సర్పంచులు ఇతర నాయకులు అందజేశారు.

# మహిళలు ప్రశ్నించే స్థాయికి ఎదగాలి




**-కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి**

**-సుమతి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా మహిళా సాధికారత వేడుకలు**




**హన్మకొండ,19మార్చి,తరంగాలు:** మహిళలు తమ ఆలోచనలను ఆచరణలో పెట్టి ప్రశ్నించే స్థాయికి ఎదగాలని,మహిళలకు ఆర్థిక ఎదుగుదల సమాజ, కుటుంబ సహకారం లభించిన నాడే ఇలాంటి కార్యక్రమాలకు సార్థకత చేకూరుతుందని అదే నిజమైన మహిళా సాధికారత అని కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.హనుమకొండ జిల్లా అనంతసాగర్ లోని సుమతి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఉమెన్ సెల్ ప్రొటెక్షన్ చైర్మన్ శ్రీవాణి ఆద్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మహిళా సాధికారత, అస్థిత్వత అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు, మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మహిళ తన ఆలోచనలను ఆచరణలో పెట్టే స్థాయిలో ఉన్నప్పుడే, నిజమైన గుర్తింపు అన్నారు.సమాజ నిర్మాణంలో కుటుంబాల సుస్థిరతలో, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో మహిళల పాత్ర అమూల్యమైనదని, మహిళలు తమ ప్రతిభ, శక్తి,సంకల్పంతో ప్రతి రంగంలోను ముందుకు సాగుతున్నారు.వారి కృషి, పట్టుదల,అంకిత భావం అందరికీ ప్రేరణ.మహిళల సాధికారత,సమానత్వం కోసం చేస్తున్న ప్రతి ప్రయత్నం సమాజాన్ని మరింత అభివృద్ధి దిశగా మార్చుతుందని,మహిళల హక్కులను గౌరవించి, వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు కుటుంబం,సమాజం,ప్రభుత్వం కట్టుబడి ఉండాలి. మహిళలపై హింస,వివక్షను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి.సమాజంలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేయడానికి,వారి స్వప్నాలను సాకారం చేయడానికి చిన్నతనం నుండే ప్రోత్సాహిచాలని,స్త్రీ లేనిది సృష్టి లేదని, మాతృస్వామ్య వ్యవస్థ తరువాతే పితృస్వామ్య వ్యవస్థ వచ్చిందని మరువరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఢాక్టర్ రాజశ్రీ రెడ్డి,శ్రీవాణి,ఫ్యాకల్టీ, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# విపరీత ధోరణితో అగమ్య గోచరం కానున్న విద్యార్థుల భవిత




**-ఆందోళన కలిగిస్తున్న వరుస సంఘటనలు**
**-విద్యా హక్కు చట్టంతో ఉపాధ్యాయులకు సంకెళ్లు**
**- నిస్సహాయ స్థితిలో ఆవేదన చెందుతున్న వైనం**
**-తల్లిదండ్రుల అతి గారాబం లేదా అసలు పట్టించుకోకపోవడం రెండూ తప్పే**
**-తీవ్ర దుష్ప్రభావం చూపిస్తున్న సినిమాలు, సోషల్ మీడియా**
**-ప్రశ్నార్థకం కానున్న విద్యార్థుల భవిష్యత్తు - సమాజ కంఠకులుగా మారే పెను ప్రమాదం**
**-మొక్కై వంగనిది - మానై వంగుతుందా**
**-నేడు బెత్తమే వారిని మార్చలేక పోతే భవిష్యత్తులో లాఠీలు మార్చాల్సి వస్తది**
**-ఇవి డేంజర్ బెల్స్ - ప్రభుత్వాలు ,మేధావులు ఆలోచించాల్సిన తరుణం**
**-తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ , ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు ల ఉద్ఘాటన**



ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు



టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్

**కేసముద్రం, మార్చి 19, (తరంగాలు)** ఆంధ్రప్రదేశ్లోని ఒక ప్రభుత్వ పాఠశాల గోడపై పదవ తరగతి విద్యార్థి " దమ్ముంటే పట్టుకోరా ఇన్విజిలేటరు ,పట్టుకుంటే వదిలేస్తా బుక్కులెట్టు ,నీ అవ్వ తగ్గేదేలే " అని పుష్ప సినిమాలోని అల్లు అర్జున్ డైలాగ్ ను కాపీ కొట్టి రాసిన డైలాగ్ చూసి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ విస్మయం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ సినిమాలు, సోషల్ మీడియా విద్యార్థుల పై తీవ్ర దుష్ప్రభావాన్ని కలిగిస్తున్నాయని, విద్యాహక్కు చట్టం కూడా విద్యార్థులను దండించరాదని చెప్పడం, తల్లిదండ్రుల అతి గారాబం లేదా అసలు పట్టించుకోకపోవడం వలన క్రమశిక్షణ లేకుండా పోయిందన్నారు. విద్యార్థులు ఏం చేసినా అడిగే వారే లేరని వారి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని అభిప్రాయపడ్డారు .వీరికిస్తున్న అతి స్వేచ్ఛ వలన మంచి చెప్పే ప్రయత్నం చేసే ఉపాధ్యాయులపై దాడులు చేయడం , పాఠశాలలో దురలవాట్లకు లోను కావడం , భిన్న రకాల హెయిర్ స్టైల్ లతో ఆకతాయిలుగా మారుతున్నారన్నారు. ఇవన్నీ చూస్తూ విద్యార్థులను సరిదిద్దలేక ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉపాధ్యాయులు ఉంటూ ఎంతో మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "ఎంత చెప్పినా చదువులో రాణిస్తలేరని ,అలా అని మిమ్మల్ని దండించలేకపోతున్నాం అని , ఇప్పటికైనా చదవండి" అని ప్రాధేయ పడుతూ ఒక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాష్టాంగ నమస్కారం చేసి, గుంజీలు తీయడం సమస్య తీవ్రతను తెలియజేస్తుందన్నారు. చిన్నతనంలోనే తప్పు చేసినప్పుడు బెత్తంతోశిక్షిస్తే ఇంకొకసారి ఆ తప్పు చేయడానికి భయపడతారని, లాఠీలతో మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడదని వివరించారు. కానీ పిల్లలను దండిస్తే ఉపాధ్యాయులను నిందించడం ,వారిపై దాడులు చేయడంలాంటి సంఘటనలు ఎన్నో చూసామన్నారు. "మొక్కై వంగనిది మానై వంగుతుందా" అని ప్రశ్నించారు .చిన్నతనంలోనే మంచి అలవాట్లు నేర్పిస్తే తల్లిదండ్రులు ,గురువులు గర్వించే లాగా తమ భవిష్యత్తుని తీర్చిదిద్దుకుంటారని అన్నారు . అతి స్వేచ్ఛ ఇచ్చి ఇలాగే వదిలేస్తే సమాజ కంఠకులుగా మారే పెను ప్రమాదం ఉందన్నారు. ఇప్పుడు జరిగిన సంఘటనలన్నీ సమాజానికి డేంజర్ బెల్స్ మోగించినట్లేనని ,ఇంకా నిర్లక్ష్యం వహిస్తే జరిగే నష్టాన్ని ఎవరూ కూడా ఊహించలేరన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు, మేధావులు , ప్రభుత్వాలు ఆలోచించాలని సూచించారు. చట్టంలో మార్పు తీసుకొస్తే విద్యార్థుల ప్రవర్తనలో మార్పు తీసుకురావడం కష్టమేమీ కాదని, తల్లిదండ్రులు కూడా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులకు సహకరించాలని కోరారు.

# టీ బీ నియంత్రణ దినోత్సవం

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 19 తరంగాలు:** మార్చి 24వ తేదీన జరగబోయే టి.బి నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర అధికారులు పంపించిన పోస్టర్లను కరపత్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ సంబందిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాధి క్రమం తప్పకుండా మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలోని ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీబి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ , జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, టీబి ప్రోగ్రాం మేనేజర్ నీలిమ




శ్వేత, కోఆర్డినేటర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# ఎస్సి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టం





**-సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయ ఫలితమే ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం**

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**

**-ఎస్సి వర్గీకరణకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్.నాగరాజులకు కృతజ్ఞతలు**

**వర్దన్నపేట,19మార్చి,తరంగాలు:** ఎస్సి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణ, హేతుబద్ధీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిన శుభసందర్భాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారగారి ప్రీతమ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ దళితుల కోసం,దళితుల అభ్యున్నతి కోసం దళితుల సామాజిక న్యాయం కోసం పని చేస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం 1955లో తీసుకువచ్చిన సివిల్ రైట్స్ యాక్ట్, భూ సంస్కరణల చట్టం,భూ సీలింగ్ చట్టం,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం1989,మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లాంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలతో పాటు నేడు ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ,హేతుబద్ధీకరణ బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందడం అనేది చరిత్రలో నిలిచిపోయే ఒక చారిత్రాత్మకమైన నిర్ణయమని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజునే ఎస్సీ వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆనాడే ఎస్సీ వర్గీకరణ కోసం కార్యాచరణ ప్రకటించడం జరిగింది.సీఎం రేవంత్ రెడ్డి నిబద్ధత,కమిట్మెంట్ తోనే మంగళవారం ఎస్సీ వర్గీకరణ,హేతుబద్ధీకరణ బిల్లు 2025 రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం జరిగిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రివర్గానికి,ఎమ్మెల్యేలకు,ముఖ్యంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులకు అంకితం అలాగే పోరాట వీరులుగా నిలబడ్డ ఎమ్మార్పీఎస్ శ్రేణులకు, యావత్తు మాదిగ జాతికి,అండగా ఉన్న సమాజానికి అంకితం అని తెలిపారు.దళితుల్లో ఎక్కువ భాగంగా ఉన్నది అందులోనూ పేదరికంలో ఉన్నది, వెనకబడిన జాబితాలో ఉన్నది,లబ్ధి పొందాల్సింది మాదిగలు,ఉప కులాలే అని వారికీ వారి వారి జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు దక్కడం సంతోషదాయకం అన్నారు.ఎస్సి వర్గీకరణ ద్వారా ఎవరి వాటా వారు పొంది అన్నిరంగాల్లో ఉన్నతంగా ఎదుగుతారని అదేవిధంగా దళిత జాతుల్లో నూతన వెలుగులు నిండుతాయని ఆకాంక్షించారు.రిజర్వేషన్లను పెంచి వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించిన సందర్భంగా ఆ రిజర్వేషన్లను పెంచి మాదిగ,మాదిగ ఉప కులాల జనాభా నిష్పత్తి ప్రకారం వాటాను అందజేయాలని కోరారు.ఎస్సి వర్గీకరణకు సహకరించిన అన్ని వర్గాల ప్రజలకి, అధికార యంత్రాంగానికి,మీడియా విభాగానికి, పోలీస్ వ్యవస్థకు, సంఘాలకు, విద్యార్థి, ఉద్యోగ, మహిళా సంఘాల బాద్యులకు,కళానేతలకు, ప్రజాస్వామిక వాదులకు, మేధావులకు, శ్రేయోభిలాషులైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తూల్ల రవి, ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిదుముల్ల భాస్కర్, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,సంకినేని దేవేందర్ రావు,గుంటి కుమారస్వామి,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, నాయకులు మరుపట్ల సాయికుమార్,చిన్నాల దేవేందర్,ఎండీ వలిపాష,మైధం బుచ్చిమల్లు మడత రాములు, సూరారపు నిరంజన్, అకులపెల్లి చేరాలు,సంకినేని వెంకటేశ్వర్లు, సత్యనారాయణ,సంకినేని కొమురుమల్లు,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచండి





**-మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జార్పుల రాములు నాయక్**

**ఆలేరు ఆర్సీ,మార్చి 18(తరంగాలు):** మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచాలన్నారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ పథకం కార్యాలయ సిబ్బంది, క్షేత్ర సహాయకులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ( ఎన్ఆర్ఈజీఎస్ )పనుల్లో వేగం పెంచి కూలీల సంఖ్య వంద శాతం హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, మార్చి 31 లోపు,మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా జరుగుతున్న పనులు భూమి అభివృద్ధి పనులలో భాగంగా భూమి చదునుచేసే పనులు, వరదకట్టలు, సరిహద్దు కందకాలు,ఇంకుడు గుంతలు, తదితర అన్ని పనులకు సంబంధించి గ్రామాలవారిగా ఎఫ్ఏలు టీఏలు, పంచాయతీ కార్యదర్శులుతో సమీక్షించారు.అనంతరం పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు అవగాహన కల్పించి మార్చి31లోపు పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలన్నారు .గ్రామాల్లో త్రాగునీటి కోరతలేకుండా చూడాలని, ఎల్ఆర్ఎస్, టాక్స్ కలెక్షన్, ఉపాధి హామీ పనులలో నాటిన మొక్కలకు ట్యాంకర్ ద్వారా గ్రామ పంచాయతీ సిబ్బందితో నీటిని అందించాలని సూచించారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపిఓ పద్మావతి, సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్ రెడ్డి, ఏపీఓ బొడిగే రమేష్ గౌడ్, ఈసీ సుంకరి శ్రీనివాస్ గౌడ్, టీఏలు ఏగు మల్లేశం యాదవ్, జమాండ్ల యాదిరెడ్డి, డి నిర్మలా, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత జౌళి శాఖ ఏడీగా శ్రీనివాస్



**ఆలేరు ఆర్సీ, మార్చి 19(తరంగాలు):** ఉమ్మడి నల్గొండ జిల్లాలో నిరుపేద బడుగు బలహీన వర్గాల కుటుంబంలో పుట్టి ఉన్నతమైన స్థాయికి ఎదుగుతూ చేనేత ఏడీఓ మరియు డీఓగా కొనసాగుతూ అహర్నిశలు చేనేత వ్యవస్థ కోసం పాటుపడుతూ ముందుకు సాగుతున్నటువంటి శ్రీనివాస్ ని యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌళి శాఖ ఏడీగా నూతనంగా పదవి బాధ్యతలు ఇచ్చినటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనికి హృదయపూర్వక ధన్యవాదాలు. యాదాద్రి భువనగిరి జిల్లా జౌలి శాఖ ఏడీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాద పూర్వకంగా బుధవారం రోజు పద్మశ్రీ చింతకింది మల్లేశం, ఆలేరు పట్టణ కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు రాజు, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్, ఎలగందుల సిద్దులు మరియు చేనేత కళాకారులు తదితరులు పాల్గొని ఏడీ శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిసి చేనేత శాలువాతో సత్కరించినారు. అనంతరం చేనేత కార్మికులు మాట్లాడుతూ చేనేత కళాకారుల, చేనేత వ్యవస్థ కోసం, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా, చేనేత జౌళి శాఖ మంత్రి కమిషనర్ ద్వారా చేనేత కళాకారులకు రానున్న పథకాలు కానీ చేనేత వ్యవస్థను మరింత ముందుకు తీసుకుపోయాలి అని చేనేతను ఆదుకోవాలని కోరడం జరిగింది. శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత కళాకారుల కోసం చేనేత వ్యవస్థ కోసం నా కృషి తోడ్పాటు మీకు ఎల్లవేళలా ఉంటాయని మీతో పాటు చేనేత వ్యవస్థ కోసం అహర్నిశలు శ్రమించి పాటు పడతానని సానుకూలంగా స్పందించార

# ఆత్మకూరు(ఎం)తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన వి లావణ్య



**ఆలేరు ఆర్సీ, మార్చి 19(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం నూతన తహసీల్దార్ గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన వి లావణ్య. తహసీల్దార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులపై అమోదం పొందినందుకు సీఎం,మంత్రి, ఎమ్మెల్యేల చిత్ర పటానికి పాలాభిషేకం



**ఆలేరు ఆర్సీ, మార్చి 19(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు గంగాపురం మల్లేష్ సమక్షంలో పాలాభిషేక కార్యక్రమం చేయడం జరిగింది. ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ మంగళవారం రోజు (తేదీ: 18-3-2025 రోజు)జరిగిన అసెంబ్లీ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ పై బిల్లు ఆమోదం మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లుపై ఆమోదం తెలపడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పెద్దపీట వేస్తూ రాజకీయ ఆర్థిక సామాజిక అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించడం కోసం ఆమోదం తెలిపి బిల్లు పెట్టడం మనం గర్వించదగ్గ విషయం అందుకుగాను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరూ ప్రజా ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సహకరించాలని కోరుచున్నాము.బుధవారం రోజు మండల కేంద్రంలో బీసీ బిల్లును ఆమోదం తెలిపినందుకు మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు గాను కృతజ్ఞతగా మోటకొండూరు మండల కేంద్రంలో ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం చేయడం జరిగింది . మరొకసారి ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఇక్కడికి వచ్చి పాలాభిషేక కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మండలంలో గల జిల్లా నాయకులకు మరియు మండల నాయకులకు మరి గ్రామ శాఖ అధ్యక్షులకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళ నాయకురాలకు మరియు కాంగ్రెస్ కుటుంబ సభ్యుల అందరికీ మోటకొండూర్ మండల ప్రజల అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

# జల్లి గ్రామంలో పదవ తరగతి చదువుతున్న పింగిలి అశ్వంత్ రెడ్డి గుండెపోటుతో మృతి.







**చెన్నారావుపేట మార్చి 19 (తరంగాలు)** చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలోని పింగిలి రజనీకర్ రెడ్డి నవతల ఏకైక కుమారుడు పింగిలి అశ్వంత్ రెడ్డి నర్సంపేట డివిజన్లోని మదర్స్ ల్యాండ్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్నాడు. ఈనెల 21న జరిగే పరీక్షల లో పదవ తరగతి పరీక్ష రాసి ఉత్తీర్ణత పొందాల్సిన విద్యార్థి ఈరోజు అనగా బుధవారం నాడు ఉదయం 10 గంటల సమయంలో గుండెపోటు రావడంతో హాస్పిటల్కు తరలించడం జరిగింది. హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. కొడుకు మరణాన్ని తట్టుకోలేక తండ్రి పింగిలి రజనీకర్ రెడ్డి గుండెపోటు రావడంతో గ్రామస్తులు అందరూ ఆయనకు పరిచయాలు చేసి కొడుకు కు జిల్లేడు చెట్టుతో పెళ్లి కార్యక్రమం ముగించుకొని పడెకట్టి పాడే ముందు తను తల కొరివిపెట్టి నడుస్తున్న తీరును చూసి గ్రామస్తులందరూ కంటతడి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ ,తొగరు చెన్నారెడ్డి ,మాజీ ఎంపీపీలు కేతిడి వీరారెడ్డి, జక్కా అశోక్ ,తోగరు పాన్యాల్ రెడ్డి, అమీనాబాద్ సహకార సంఘం డైరెక్టర్ దొంతరబోయిన కొమ్మలు జల్లి మాజీ సర్పంచ్ కుమారుడు నూనె భాస్కర్, తొగరు వెంకటరెడ్డి ,తోగరు మల్లా రెడ్డి, తోగరు దేవేందర్ రెడ్డి, కేతిడి మల్లారెడ్డి, కేతిడి సూరారెడ్డి, కేతి డి రామ్ రెడ్డి, కేతిడి రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష గదులను పరిశీలన

**తహశీల్దార్ నాగరాజు**





**నర్సింహులపేట మార్చి 19 తరంగాలు**

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 21 -3 -2025 నుండి జరగబోయే పదో తరగతి పరీక్షల నిర్వహణ కొరకు, బుధవారం రోజున తహశీల్దార్ నాగరాజు పాఠశాలలోని తరగతి గదులు, టేబుల్స్, ఫ్యాన్లు, సీసీ కెమెరాల పనితీరు, విద్యుత్ సరఫరా, మంచినీటి సరఫరా, టాయిలెట్స్ మొదలగు విషయాలపై పరిశీలించడం జరిగింది. విద్యార్థులు నిర్ణీత కాలంలో హాల్ టికెట్ తో పరీక్ష సెంటర్ కు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు

## కోనాపురం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**చెన్నారావుపేట మార్చి 19 (తరంగాలు)**

వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు తెలిపారు.అలాగే పదో తరగతి పూర్తి చేసుకుని పాఠశాల నుండి బయలుదేరే విద్యార్థులు 9వ తరగతి విద్యార్థులను పదో తరగతికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ: పదో తరగతి విద్యార్థులు బోర్డు పరీక్షల్లో ఉత్తీర్ణత మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మరియు గ్రామానికి గొప్ప పేరును తేవాలని కోరారు.పాఠశాల నుంచి పదవ తరగతి విద్యార్థులు వెళ్తున్న సందర్భంగా విద్యార్థులను ఇకపై రాసే ప్రతి రాత పరీక్షల్లో విజయతలిగా నిలవాలని, ప్రతి నిర్ణయాన్ని ఆలోచించి తీసుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఉన్నత స్థాయికి ఎదగాలని దానికి అనుగుణంగా విద్యార్థులు గొప్ప లక్ష్యాలను పెట్టుకొని వాటిని అధిరోహించడానికి నిరంతరం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జయ ప్రకాష్, శ్రీదేవి, రమేష్, శ్రీనివాస్, నాగమణి, అశోక్, జావిద్, పాఠశాల అమ్మ కమిటీ చైర్మన్ రమ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**తరంగాలు /సంగెం**

తెలంగాణ ప్రభుత్వం చట్టసభల్లో ఎస్సీ రిజర్వేషన్ ఆమోదించినందుకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు ఈ రెండింటిని అసెంబ్లీలో బిల్లు ఆమోదింప చేసినందుకుగాను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో సంగెం మండల కేంద్రం లో ర్యాలీ తీసి, సీఎం రేవంత్ రెడ్డి భట్టివిక్రమార్క, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం..ఈ కార్యక్రమం సంగెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, ఎనుమాముల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అచ్చ నాగరాజు, నరసింహ నాయక్, మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆగపాటి రాజు, ఇండ్ల రవి,కందగట్ల నరహరి, విలాసాగరం వెంకటేశ్వర్లు, కాగితాల జగన్నాథ చారి, మునుకుంట్ల మోహన్, మహిళా అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్యారాణి, సీనియర్ నాయకులు పులి సాంబయ్య నల్లతీగల రవి, మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి పాషా, బాషి పాక సదయ్య, గోపతి రవి,మహిళా నాయకురాలు అప్పల కవిత, రాధిక, పెంతల ప్రతాప్, ఎనబోతుల సదానందం, పంబోజు సత్యం, ధోనికల శ్రీనివాస్, ఐలయ్య,చంద్రమౌళి సారంగం, శ్రీనివాస్,అనిల్ బిక్షపతి రాజు చంద్రశేఖర్, వీరస్వామి నాగరాజు బద్రు,మల్లికార్జున్, రమేష్ వరదరాజు,సునీల్,పత్తిపాక రమేష్ ఎల్లయ్య, వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శు లు, సీనియర్ నాయకులు, యువజన సంఘం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు..

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి మాదిగ జాతి రుణపడి ఉంటుంది





**-నల్ల చంద్రస్వామి మాదిగ**

**- ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదం పొందడం మాదిగల పోరాట విజయం**

**-మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం**

**-స్వీట్ల పంపిణితో సంభరాలు**

**ఆలేరు ఆర్సీ, మార్చి 19(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భువనగిరి - మోత్కూర్ ప్రధాన రహదారి వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో మహా జననేత వర్గీకరణ సాధకుడు 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట యోధుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్ల పంపిణి కార్యక్రమంతో ఘనంగా సంబరాలను నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం గత 30 సంవత్సరాలుగా మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి వర్గీకరణ సాధించడం జరిగింది. నిన్న తెలంగాణ అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ బిల్లును ఆమోదింప చేయడం గర్వించదగ్గదని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏదేమైనా వర్గీకరణ సాధకుడు మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితంగానే ఈ జాతికి ఫలాలు అందాయని ఫలాలు అందుతున్నాయని అంత గొప్ప మహోన్నతమైన నాయకుడు మందకృష్ణ మాదిగ అని ఆయనకు మాదిగ జాతి పక్షాన పాదాభివందనాలు తెలియజేస్తూ జాతీ యావత్ మందకృష్ణ మాదిగ అన్నకు రుణపడి ఉందని కొనియాడారు. ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన మాదిగ అమరులకు జాతీ రుణపడి ఉంటుందని అన్నారు.అదేవిధంగా గత 30 ఏళ్లుగా మా జాతి ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు వ్యాపారవేత్తలకు, రాజకీయ నాయకులకు, మానవతా వాదులకు, మీడియా పెద్దలకు, సామాజిక వాధులకు మాదిగ దండోరా పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని



అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ,మండల కన్వీనర్ పందుల భిక్షపతి మాదిగ, మండల నాయకులు గురుకు యాదగిరి మాదిగ, గంధమల్ల శివశంకర్ మాదిగ, గజ్జెల్లి పవన్ మాదిగ, గంధమల్ల గణేష్ మాదిగ, దుర్గ ప్రసాద్ మాదిగ,బీసి నాయకులు ఆర్ నారాయణ నాయిబ్రాహ్మణ, మైనార్టీ నాయకులు మజీద్ మరియు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు పెద్దవాగుపై ఉన్న బ్రిడ్జిని వెడల్పు చేయాలి





**-సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్**

**ఆలేరు ఆర్సీ, మార్చి 19(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆలేరు పెద్ద వాగుపై ఉన్న బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ నిజాం కాలంలో నిర్మించిన బ్రిడ్జి శిధిలావస్థకు చేరిందని గతంలో అనేకసార్లు ఈ బ్రిడ్జిపై ప్రమాదాలు జరిగి అనేకమంది వికలాంగులుగా మారారని ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని అయినప్పటికీ మన పాలకులు ఆలేరు పెద్దవాగుపై బ్రిడ్జిని నిర్మించడంలో నిర్లక్ష్యం చేయడాన్ని ఆయన తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. ఆలేరు పట్టణానికి శివారున ఇరుకు బ్రిడ్జి వల్ల పట్టణ వ్యాపార




సముదాయాలు పెరగడం కోసం ఈ బ్రిడ్జి ఆటంకంగా ఉందని ఆలెరు పట్టణానికి పెద్ద వాగు ముగింపు ప్రాంతంగా నిలిచిపోయిందని వివిధ గ్రామాల నుండి ఆలేరు పట్టణానికి వ్యాపార నిమిత్తం వచ్చే ప్రజలు ఈ బ్రిడ్జిపై నుండి దాటడం కోసం అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. బ్రిడ్జికి అవతల ప్రభుత్వ ఆసుపత్రి ,ఎంపీడీవో కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ కార్యాలయాలకు వెళ్లేవారు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి ఉందని అన్నారు. వృద్ధులు వికలాంగులు ఈ బ్రిడ్జి దాటాలంటే ప్రాణగండంగా ఈ బ్రిడ్జి తయారైందని ఆయన అన్నారు. సిపిఎం పోరుబాట సందర్భంగా ప్రజా సమస్యలను పరిష్కారం కోసం సిపిఎం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎన్నికల సందర్భంగా ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం ఇక్కడ ప్రజలకు హామీ ఇచ్చారని వెంటనే ఐలయ్య ప్రభుత్వంతో మాట్లాడి పెద్ద వాగుపై బ్రిడ్జిని వెడల్పు చేయడం కోసం నిధులు వెచ్చించే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్, బొప్పిడి యాదగిరి, కాసుల నరేష్, చెక్క పరశు రాములు , మోరిగాడి లక్ష్మణ్ ,ఎండి మతిన్ ,యాసారపు ప్రసాద్, ఎండి ఖలీల్ ,మాదాను నవీన్ ,కటకం సుదర్శన్ ,ఎండి అమీర్, బర్ల సిద్దులు ,గనగాని రాజు ,గాడి పెల్లి ప్రశాంత్, మోరిగాడి అంజయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సమస్యలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించిన ఎంపీడీఓ రాములు నాయక్

**ఆలేరు ఆర్సీ, మార్చి 19(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లబ్ధిదారులకు నిర్మాణంపై వ్యక్తపరిచిన సమస్యలుపైన బుధవారం రోజు ఎంపీడీఓ రాములు నాయక్ అవగాహన కల్పించారు. మార్చి31లోపు ఇళ్ల నిర్మాణం కోసం ముగ్గులు పోసుకుని పునాదులు నిర్మాణం చేపట్టాలని సూచించారు. 600స్కేర్ ఫీట్లు విస్తీర్ణంలో హాల్, బెడ్రూం, కిచెన్ వచ్చే విధంగా నిర్మాణం చేపట్టాలని కోరారు.ఇళ్ల నిర్మాణాన్ని బట్టి ఐదు దఫాలుగా బిలు లు చెల్లిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జె రాములు నాయక్, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ జనరంజన్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఎస్సీ బీసీ వర్గీకరణ బిల్లు పాసు చేసినందుకు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**-బిల్లును ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు పిసిసి సభ్యులు దశ్రు నాయక్**




**కేసముద్రం, మార్చి 19, (తరంగాలు)** శాసనసభలో బీసీ రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించిన సందర్భంగా నేడు కేసముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ కు,ధన్యవాదాలు తెలిపిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,పిసిసి సభ్యులు దస్రు నాయక్

**అనంతరం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ:-**

42 శాతం రిజర్వేషన్లు కల్పించి బిల్లును చట్టసభలో ఆమోదంతో బడుగు బలహీన వర్గాల సామాజిక న్యాయం కాంగ్రెస్తోనే సాధ్యమని నిరూపితమైంది. .కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల న్యాయం చేస్తుందని మరోసారి రుజువైంది..ఎవరు చేయలేని సాహసాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారు..బీసీ బిల్లును కేంద్రం బిజెపి అడ్డగుడ్డ ప్రజలు తగిన బుద్ధి చెప్తారు..సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్దపిట వేస్తున్నాను చెప్పడానికి బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టసభలో ప్రవేశపెట్టడమే నిదర్శనం..ఎన్నికల్లో హామీ ఇచ్చినం మాట ప్రకారం రాష్ట్రంలో కులగరణ పూర్తి చేసి కాంగ్రెస్ చరిత్ర సృష్టించడమే కాకుండా దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది.. దేశవ్యాప్తంగా కులగనన చేపట్టాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిగా దళితులను చేస్తానని చెప్పి కేసీఆర్ గెలిచాక తానే గద్దనికి దళితులను అవమానించారు అని గుర్తుచేశారు..ఈ కార్యక్రమంలో ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,మాజీ జడ్పీటీసీ కదిరే సురేందర్,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పోలేపాక నాగరాజు, ఎండి తాజోద్దీన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండీ ఆయాబ్ ఖాన్, యాదగిరి, వీరన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, పోలేపల్లి వెంకట్ రెడ్డి,రాము, వేణు,కొండ సురేష్, కొమరయ్య, సాట్ల శ్రీను,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు, భూలోక్ రెడ్డి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, గందసిరి వెంకన్న, పోకల శ్రీనివాస్,తరాల సుధాకర్, సామల నరసయ్య, పందుల సారయ్య చెడిపల్లి ఏలేందర్ బన్నిశెట్టి వెంకటేష్, బద్య, హనుమ, బాల,ముజ్జు, సుందర్ వెంకన్న, బాదవత్ సుమన్,బాలు, పిల్లి రమేష్, వెంకన్న, ఎండి నవాజ్, మామిడి శెట్టి మల్లయ్య అరుణ్,రఫీ,సిద్దు,అలిమ్, ఏకాంతం చారి,సుధాకర్, గొట్టం రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు...

# నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు ఎంఈఓ యాదగిరి




**కేసముద్రం, మార్చి 19, (తరంగాలు)** విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించినప్పుడు ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి,ప్రధానోపాధ్యాయులు పెనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాలేరు యాదగిరి అన్నారు. పెనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రతి విద్యార్థికి పదో తరగతి, పాఠశాల విద్య అనేది జీవితంలో మర్చిపోలేని ఒక అనుభూతిని మిగులుస్తుందని అని ఆయన అన్నారు. రానున్న పబ్లిక్ ఎగ్జామినేషన్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో చాలా ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు ఆయా విషయాలపై సూచనలు చేసి ఉత్తమ ఫలితాలు సాధించేలా మెలుకువలు నేర్పారు. కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు లైన్స్ క్లబ్ కేసముద్రం వారు పరీక్ష సామాగ్రిని అందించారు. ఈ వీడ్కోలు సమావేశంలో విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అంజయ్య, ఉపాధ్యాయులు గురునాధరావు, హుస్సేన్, వెంకటగిరి, శ్రీనివాస్ రావు, బీముడు, సత్యం, మల్లేశం, భాస్కర్, రవికుమార్, కిషన్ భాగ్యలక్ష్మి, వీరేందర్ విజయ్ చందర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**సునీత విలియమ్స్ కి శుభాకాంక్షలు**

అంతరిక్షంలో 9 నెలల పాటు కాలం గడిపి భూమి మీదకు వచ్చిన సునీత విలియమ్స్ కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుగొండ ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామస్తులు చప్పట్లతో తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి మాట్లాడుతూ "ఈ విజయంతో, మనం పెరిగేలా, శాస్త్రం, టెక్నాలజీ, సామాజిక మార్పు, ప్రేరణ మరియు సమాజంలో సానుకూల మార్పులకు బలమైన ప్రేరణను ఇస్తుందనీ అన్నారు.పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, జాతీయ వినూత్న విద్యాబోధనలో అవార్డు గ్రహీత డాక్టర్ వి. గురునాధరావు మాట్లాడుతూ "భూమి మీదకు సునీత విలియమ్స్ తిరిగి రావడం పట్ల, ఈ ఘట్టం ప్రపంచం మొత్తానికి ఒక మైలురాయి. అది కేవలం ఒక శాస్త్రీయ విజయంగా కాకుండా, ఒక సామాజిక, సాంస్కృతిక పాఠంగా కూడా ఉంటుంది. సునీత వంటి శాస్త్రవేత్తలు, అనేక అడ్డంకులను అధిగమించి, తమ స్వప్నాలను నిజం చేసుకుంటున్నారని చూసి, వారు ప్రపంచమంతటా మహిళలందరికీ ఎంతో ప్రేరణను అందిస్తున్నారు. మహిళలు కూడా అంతరిక్ష అన్వేషణలో, శాస్త్రంలో, సాంకేతికతలో ముందడుగు వేయగలరు అన్నది ఇది మిళితమైన సందేశం."అని తెలిపారు...

# నర్సింహులపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐ.పి.ఎస్





**నర్సింహులపేట మార్చి 19 తరంగాలు** మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండల పోలీస్ స్టేషన్ బుధవారం రోజున ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. మొదటగా స్టేషన్ ఆవరణ పరిసర ప్రాంతాలను, సిబ్బంది బసచేసే గదులను పరిశీలించి పరిశుభ్రత పై ఆరా తీశారు తర్వాత స్టేషన్ రికార్డులను పరిశీలించి, ప్రస్తుతం ఉన్న కేసుల విచారణ పురోగతిని, అడిగి తెలుసుకున్నారు. తదుపరి దర్యాప్తు వేగవంతం చేసేందుకు ప్రత్యేక కార్యచరణ ఉండాలని, ప్రతికేసును నిష్పక్షపాతంగా నాణ్యతతో దర్యాప్తు చేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు సూచనలు ఇచ్చారు.ఆన్లైన్ బెట్టింగ్స్, సైబర్ క్రైమ్స్పై ప్రజల్లో అవగాహన పెంచాలి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు,

**సైబర్ నేరాలపై-అవగాహన అవసరం**

జిల్లాలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా విద్యావంతులు ఎక్కువగా ఈ మోసాలకు గురవుతున్నారని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్లైన్ బెట్టింగ్స్, ఫేక్ లింక్స్, మోసపూరిత యాప్స్ ద్వారా యువత ఎక్కువగా నష్టపోతున్నారని, అందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, సోషల్ మీడియా వేదికగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

**రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి**

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు తీసుకోవాలి అని హెచ్చరించారు.

**సిబ్బందికి మార్గదర్శకాలు**

స్టేషన్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలకు 24/7 అందుబాటులో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని చెప్పారు. స్వయంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తొర్రుర్ డీఎస్పీ కృష్ణ కిషోర్, తొర్రుర్ సీఐ గణేష్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సైబర్ క్రైమ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థుల ఫీజుల పేరుతో హాల్ టికెట్ ఆపకూడదు

**-డి ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.**

**-భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డిఎస్ఎఫ్ఐ) రాష్ట్ర నేతలు శాంతి కుమార్,సాయి కుమార్,సూర్య ప్రకాష్.**

**-పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి.**

**-పర్మిషన్స్ లేని స్కూల్, ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న స్కూల్స్ గుర్తింపును రద్దు చేయాలి.**

**-డి ఈ ఓ స్పందన.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 19 తరంగాలు,:** జిల్లాలో ఏ ప్రైవేట్ స్కూల్ ఐతే విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకుండా ఇబ్బంది పెడతారో ఆ స్కూల్ పై కఠిన చర్యలు తీసుకుంటాం.విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా కృషి చేస్తుంది, ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకునే బాధ్యత మాది.పర్మిషన్ లేని స్కూల్స్ ను గుర్తించి చర్యలు తీసుకుంటాం.డి ఎస్ ఎఫ్ ఐ నేతల కామెంట్స్. మహబూబాబాద్ జిల్లాలో హద్దుమీరి విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కితే చూస్తూ ఊరుకునేది లేదని తెలిపారు.ప్రైవేట్ , కార్పొరేట్ స్కూల్స్ లో ప్రతి ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 25% రాయితీ కల్పించాలి.ఫీజులో నియంత్రణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి అధిక ఫీజులు వసూలు చేస్తే మాత్రం ఆ స్కూల్ పై యుద్ధం సాగిస్తాం.ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా -డి ఎస్ ఎఫ్ ఐ లక్ష్యం అని తెలిపారు.

# చలో ఢిల్లీని విజయవంతం చేయండి

**యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్**



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 27న చలో ఢిల్లీ జయప్రదం చేయాలని కోరుతూ అంబేద్కర్ కూడలి వద్ద కరపత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీ లకు బడ్జెట్లో సరిపడా నిధులు కేటాయించి అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని అదేవిధంగా కేంద్రం పరిధిలో ఉన్న అన్ని విద్యాసంస్థలలో దాదాపుగా 14025 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రాల పరిధిలో ఉన్న యూనివర్సిటీలకు వీసిలను నియమించే అధికారాన్ని గవర్నర్లకు ఇవ్వాలనే ముసాయిదాను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము అదేవిధంగా దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి సంబంధం లేకుండా డీమ్డ్ యూనివర్సిటీలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని దీనివల్ల డీమ్డ్ యూనివర్సిటీలలో సమస్యలు వస్తే విద్యార్థులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను ప్రైవేటు పరం చేయడం కోసం పూనుకుందని ఇలాంటి తరుణంలో కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించి విద్యారంగాన్ని అభివృద్ధి పరచుకోవడం కోసం ప్రభుత్వ ఆధీనంలో ఉండే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నాయకులు అరుణ్,మహేష్,రోహిత్,కిరణ్,రమేష్,తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాలకు దెబ్బతిన్న కుంటలు, చెరువులు, చెక్ డ్యాములు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 19 తరంగాలు:** నిన్న తెలంగాణ పౌరసరఫరాలు,నీటి పారుదల శాఖమంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ,నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సీనియర్ ఐఏఎస్ అధికారి రాహుల్ బుజ్జ ను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కలిసి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మహబూబాబాద్ నియోజకవర్గంలోని వి ఎస్ లక్ష్మిపురం, అయోధ్య, రావిరాల,రాజులకొత్తపల్లి లో గల చెరువులు, కుంటలు,చెక్ డాములకు సుమారు 540 లక్షల రూపాయలు యుద్ధ ప్రాతిపదికన పునర్ నిర్మించాలని కోరగా వెంటనే వారు స్పందించి వారం రోజుల్లోగా మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్.**

**-జిల్లా వ్యాప్తంగా 15 పోలీస్ స్టేషన్ల పరిధిలో 46 సెంటర్లలో 8,194 మంది విద్యార్థులకు పరీక్ష.**




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 19 తరంగాలు:** మహబూబాబాద్ జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు.పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మునివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## కృత్యాధార పద్ధతి విద్యార్థులకు మేలు జరుగుతుంది.

**ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్**



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు** కృత్యాధార పద్ధతి విద్యార్థులకు బోధించడం వారికి మేలు జరుగుతుందని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు పి మధుసూదన్ అన్నారు.ట్రస్మా (వడుప్సా),సైన్స్ అకాడమీ,టెక్ మహేంద్ర ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు 4 రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. మంగళవారం నగరంలోని ఉర్సుగుట్ట వద్ద గల జేఎస్ఎం పాఠశాలలో ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ రమేష్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లలను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కృత్యాధార పద్ధతితో విద్యార్థులకు బోధించడం, వారికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు తమకు అందుబాటులో ఉన్న వస్తువులతో బోధించడం విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు.ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ప్రైవేటు పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం ట్రస్మా కే సాధ్యమైందని ధీమా వ్యక్తం చేశారు.శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు వారు నేర్చుకున్న శిక్షణ పద్ధతులతో బోధించి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ గా పి స్రవంతి,రిసోర్స్ పర్సన్స్ గా డాక్టర్ తుర్కి,డాక్టర్ రేవతి,డాక్టర్ సత్యానంద్,అబూబకర్,అమీర్ లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ టామీ,ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ,కార్యవర్గ సభ్యులు సురేష్,హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చిక వెంకటేశ్వర్లు, ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ పంచకం నర్సయ్య,వర్ధన్నపేట మండల జోన్ ప్రధాన కార్యదర్శి హరికుమార్,వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు,60 మంది సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోపా మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 19 తరంగాలు:** మహబూబాబాద్ సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీగా నియామకం అయినా ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, తొర్రూర్ సివిల్ కోర్టులో ఏజీపీగా సేవలందిస్తున్న బండపల్లి వెంకన్న గౌడ్, తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొని జాతీయస్థాయిలో కాంస్య పతకాన్ని సాధించిన కానిస్టేబుల్ కొంపల్లి అంజయ్య గౌడ్ లను మహబూబాబాద్ లో గోపా (గౌడ అఫీషియల్స్ మరియు ప్రొపేషనల్స్) ఆద్వర్యంలో ఘనంగా సత్కరించారు.గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ..సన్మాన కార్యక్రమంలో గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్, కోశాధికారి ముక్తేశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చీకటి శ్రీనివాస్, నాయకులు బుర్ర గోవర్ధన్, చిర్రా ఏకాంతం, తాళ్లపల్లి రమేష్, యాదగిరి, చీకటి రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకతీతం రంజాన్ మాసం





**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-మండల కేంద్రంలోని మజీద్ లలో ఇఫ్తార్ విందు**



**గణపురం , మార్చి 19 (తరంగాలు):** కుల మతాలకతీతం రంజాన్ మాసమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని జామా మజీద్ ,ఫాతిమా మసీదులో ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు అడ్వాన్స్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతికగా రంజాన్ మాసం నిలుస్తుంద న్నారు. ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎండిపోయిన పంటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి





**-అఖిలాభారత కిసాన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్**

**తరంగాలు/సంగెం** మండలంలోని గవిచర్ల గ్రామంలోని ఎండిపోయిన పంటలను వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించడం జరిగింది పై అధికారుల మేరకు వ్యవసాయ అధికారి ఏవో ఆర్టికల్చర్ తిరుపతి సారు రైతులను కలుసుకొని ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతుల నుండి ఏ విధంగా ఎండిపోయాయని తెలుసుకోవడం జరిగింది. ఈ దేవాదుల ప్రాజెక్టు కాల్వ ద్వారా నీళ్లు ఇస్తే మా పంటలో ఎండిపోకుండా ఉండేటివి అని, విలువైన భూమిల ను మేము కెనాల్ కు ఇచ్చినాము కాలువలు తీసినప్పటినుండి నేటి వరకు నీరు అందియలేకపోతున్నారు మా బాధలు ఎవరితోని చెప్పాలని మేము పంటలకు పెట్టుబడి పెట్టి ఎంతో నష్టపోయామని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ఈ కెనాల్ ద్వారా నీళ్లు అందించి మా పంటలకు కాపాడాలని రైతులు కోరుకున్నారు. వ్యవసాయ అధికారులు నీరు లేకనే పంటలు ఎండిపోయాయని తక్షణమే అధికారులకు తెలియజేసి ఈ దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తే పంటలు ఎండిపోకుండా ఉండేటివి అని రైతులకు చెప్పడం జరిగింది ఇప్పటికైనా పాలకులు వెన్నువెంటనే ఈ దేవాదుల ప్రాజెక్టు ద్వారా బొల్లికుంట నుంచి మొదలుపెట్టి తీగరాజు పల్లి చివర వరకు ఈ కాలువల ద్వారా నీరు వెంటనే అందించి సాగునీరు తాగునీరు ఇలాంటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులు అధికారుల మీద ఉన్నది ఈ ప్రాజెక్టుల ద్వారా రైతులకు నీరందించకపోతే రైతులందరినీ సమీకరించి ఎక్కడికి అక్కడ ప్రజా ఆందోళన చేపడుతాం దీనికి పాలకులు ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారులు బాధ్యత వహించాలి కోరినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గోనే రామచందర్ జక్కా అశోక్ రైతులు గుండెబోయిన ఎల్లగౌడ్ మొక్కల సంపతి మొక్కల లింగమూర్తి భానుక రాములు గుగులోతు హరి వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

# నర్సింహులపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ







**-మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్.**

**-ఆన్లైన్ బెట్టింగ్స్, సైబర్ క్రైమ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచాలి.**

**-రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 19 తరంగాలు:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్ నిన్న నర్సింహులపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా స్టేషన్ ఆవరణ, సిబ్బంది బస చేసే ప్రాంతాలు, స్టేషన్ గదులు పరిశీలించి, పరిశుభ్రతపై ఆరా తీశారు.ఆ తర్వాత స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ, ప్రస్తుతమున్న కేసుల విచారణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. తదుపరి దర్యాప్తు వేగవంతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ఉండాలని, ప్రతి కేసును నిష్పక్షపాతంగా, నాణ్యతతో దర్యాప్తు చేయాలని ఎస్ హెచ్ ఓ కు సూచనలు ఇచ్చారు.

**సైబర్ నేరాలు -అవగాహన అవసరం**

జిల్లాలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా విద్యావంతులు ఎక్కువగా ఈ నేరాలకు గురవుతున్నారని ఎస్పీ గారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్లైన్ బెట్టింగ్స్, ఫేక్ లింక్స్, మోసపూరిత యాప్స్ ద్వారా యువత స్వయంగా నష్టపోతున్నారని, అందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, సోషల్ మీడియా వేదికగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

**రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి**

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని హెచ్చరించారు.

**సిబ్బందికి మార్గదర్శకాలు**

స్టేషన్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలకు 24/7 అందుబాటులో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని చెప్పారు. స్వయంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తొర్రుర్ డీఎస్పీ కృష్ణ కిషోర్, తొర్రుర్ సీఐ గణేష్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సైబర్ క్రైమ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# ఎస్సి వర్గీకరణ బీసీ ల రిజర్వేషన్లు చరిత్రాత్మకం..

**-మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్..**





**చెన్నారావుపేట మార్చి 19 (తరంగాలు)**
ఎస్సి వర్గీకరణ బీసీ ల రిజర్వేషన్లు చరిత్రాత్మకమని చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మండల కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఎస్సీ వర్గీకరణ బిల్లును బిసిలకు 42% రిజర్వేషన్ అసెంబ్లీలో ఆమోదించిన శుభసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రియతమ నాయకులు శాసన సభ్యులు ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం బాణా సాంచ పేల్చి అరటి పండ్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు..ఈ సందర్భంగా భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అసెంబ్లీ లో ప్రకటించి ఆమోదించడం దేశ చరిత్రలో మొదటి రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు...బి జె పి బి ఆర్ ఎస్ పార్టీల కు బీసీ ల పట్ల చిత్త శుద్ధి ఉంటే వచ్చే ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి బీసీ లకి ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు.. కార్యక్రమములో జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు సుధన్ రెడ్డి మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ మాజీ ఎంపిటిసి ఆవుల రాములు మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్ నాయకులు చీర అశోక్ జోరు వీరయ్య గౌడ్ మల్లా రెడ్డి మెంతుల రమేష్ నారాయణ రెడ్డి ఈశ్వర్ భద్రయ్య పెద్దమ్మల రాజేందర్ కట్టస్వామి రాంచందర్ నర్సింహ రావులు హంస భద్రయ్య పెండ్లి రాజేందర్ మారెల్లి కుమారస్వామి ఆకుల అశోక్ ఆయా గ్రామాల అధ్యక్షులు తిరుపతి రెడ్డి బాలు నాయక్ ప్రభాకర్ గోవింద్ నాయక్ రాజ శేఖర్ కుమారస్వామి హనుమ నాయక్ నర్సియా ఈర్యా నాయక్ రమేష్ శంకర్ మహేందర్ రవి నాయక్ మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కయాజ్ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్క రాజు రాకేష్ తదితరులు పాల్గొన్నారు..

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
**-20 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**





**గణపురం, మార్చి 19 ( తరంగాలు):**
పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం గణపురం మండల కేంద్రంలో 20 మంది లబ్ధిదారులకు రూ.5.70 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ నిధులతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామస్తులు





**చెన్నారావుపేట మార్చి 19 (తరంగాలు)**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరలో భాగంగా మంగళవారంసాయంత్రం రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం గ్రామం నుండి ట్రాక్టర్ పై గుర్రం రథంతో డీజే పాటలతో గ్రామస్తులు గ్రామ శివారులోని గుట్టపైకి చేరుకొని అనంతరం స్వామివారిని ప్రత్యేక బండిలో గుట్ట చుట్టూ లక్ష్మీ నరసింహస్వామినామస్మరణతోగ్రామస్తులంతా .కలిసిరథోత్సవాన్నినిర్వహించారు. జాతర ముగింపు తర్వాత బుధవారం గ్రామస్తులు మరియు చుట్టుపక్క గ్రామాల ప్రజలు వనభోజనాలకు స్వామివారి గుట్ట వద్దకు వెళ్లి కోళ్లు, గొర్రెలతో వారి చెల్లించుకున్నారు .ఈ జాతర సందర్భంగా పలు కార్యక్రమాలకు దాతలుగా వచ్చినటువంటి భక్తులకు, సహకరించిన గ్రామస్తులకు, యువకులకు, మహిళలకు మరియు



చుట్టుపక్క గ్రామాల ప్రజలకు కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే గుడి నిర్మాణంలో భాగంగా సహాయ సహకారాలు, విరాళాలు, అందించిన భక్తులందరికీ శ్రీ లక్ష్మీనరసింహస్వామిఅనుగ్రహంఎల్లవేళలా ఉండాలని ఆలయ అర్చకులు శ్రీవకృష్ణచార్యులు దీవించారు.

# దొడ్డిదారిన మద్యం అమ్మకం

**నల్లబెల్లి /మార్చి 19 తరంగాలు:**



వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జోరు గా సాగుతున్నాయి .నల్లబెల్లి నుండి ప్రధాన రహదారికి దగ్గరలో ఉన్న రెండు వైన్ షాపులలో మద్యం అమ్మకాలు నువ్వా నేనా అన్నట్టు పోటీ పడి నడుపుతున్నారు .ప్రభుత్వం కేటాయించిన సమయం దాటిన తర్వాత కూడా మందు కావాలంటే .వైన్ షాప్ క్లోజ్ చేసి పక్క తలుపు నుండి మద్యం అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయి. ఇష్టానుసారంగా వైన్ షాప్ ఓనర్లు వ్యవహరిస్తున్నారు. వైన్ షాప్ లో పర్మిట్ రూములు కు పరిమితులు ఉన్నా కూడా. 24 గంటలు బహిరంగంగానే తెరుచుకొని మద్యం అమ్మకాలు జరుగుతు ఉంటున్నాయి. ఇంకా జరుగుతున్న కూడా ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఏంటో అర్థం కావట్లేదు అని స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు

# మధ్యాహ్న భోజన కార్మికులకు 10 ,వేల వేతనం ఇవ్వాలి..

**జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి.**




**కేసముద్రం,మార్చి 19, (తరంగాలు)**
బుధవారం కేసముద్రం మండలంలోని తాళ్లపూస పెల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని మధ్యన భోజన కార్మికుల తో సమావేశమైన సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి, జల్లే జయరాజు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అనేక ఏల్లుగా చాలీచాలని వేతనాలు తీసుకుంటూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో మేము అధికారంలోకి వచ్చిన తరువాత మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు 10 వేల వేతనం ఇస్తామని చెప్పి సంవత్సర కాలం దాటుతున్న ఇప్పటికీ మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని అన్నారు. ఇప్పటికీ ఒక్కో పాఠశాలలో ముగ్గురు నలుగురు కార్మికులు ఉంటే వారికి నెలకు రూ. 1000 లేక 2000 వేలు వారి వారి ఖాతాలలో జమ అవుతున్నాయని ఇవి కావుడా ప్రతి నెల నెల రావటం లేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు చెప్పిన విధంగా ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10వేల రూపాయల వేతనం ఇవ్వాలని, వంట సామాగ్రి అందించాలని, వంటగ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని, వంటగదులు లేని పాఠశాలల్లో వంటగదులు నిర్మించాలని పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో ముత్యాల యాదమ్మ, తీగల స్వాతి, పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఆమోదం






**-పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కి పాలాభిషేకం.**
**-ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి, గుగ్గిళ్ళ.పిరయ్య మాదిగ.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 19**
స్థానిక మహబూబాబాద్ జిల్లా కేంద్రం ప్రాంగణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు మాదిగ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అన్ని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పాలిబిషేకం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి గుగ్గిల్ల. పిరయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన నిన్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని గుగ్గిళ్ళ.పిరయ్య మాదిగ మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్ల పంపిణీ చేసుకొని టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది. మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ గారు ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని ,అమరులకు జోహార్లు తెలిపారు ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు , సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ...ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ శేషం కిరణ్ మాదిగ , ఎమ్మెస్ పి మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు చలగొల వెంకన్న, జిల్లా అధ్యక్షులు ఎండి పాషా,జిల్లా నాయకులు కందిపాటి భిక్షపతి మాదిగ గుగ్గిళ్ళ.నవీన్ మాదిగ దాసరి. సంజీవ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పులి సోమయ్య,మండల ఇన్చార్జి పులి. సతీష్ మాదిగ, ఎంఎస్పి మహిళా జిల్లా నాయకురాలు బోడా సుమిత్ర,గుండెల సరిత,మంద సావిత్రి ,గుంటుక రేణుక,కోళ్ల చంద్రకళ, సీనియర్ నాయకురాలు రామరాజు పద్మ,భూక్యా కైక,తప్పెట్ల యాకమ్మ, స్వరూప, నందిపాటి చరణ్ మాదిగ మంద సుమలత మాదిగ,కట్ల రాము మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు...

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్...



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఓ ప్రకటనలో కమిషనర్ తెలిపారు.పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు.అదేవిధంగా ఏలాంటి సభలు,సమావేశాలు,ర్యాలీలకు,మైకులు,డిజేలతో ఊరేగింపులు,దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు.పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు,మూసివేయాలని సూచించారు.పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు.ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు,రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు.

# అంకెల గారడీ నేటి రాష్ట్ర బడ్జెట్..



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 19 తరంగాలు:**
రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో నిన్న ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ అంకెల గారడీగా ఉందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ అభిప్రాయ పడుతుంది. మౌలిక రంగాలను విస్మరించిన ఈ బడ్జెట్ లో కేటాయింపులు అంకెలలో పెంచిచూపటం వల్ల అదనపు ప్రయోజనం ఏమీ లేదు. మూడు లక్షల 20 వేల కోట్ల వార్షిక బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దృష్టిలోపం ఉంది. గత టిఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వ కేటాయింపుల సంఖ్యలు,అంకెలు మాత్రమే. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలుకు మొక్కుబడిగా కేటాయింపులు చేసి చేతులు దులుపుకున్న చందంగా రాష్ట్ర వార్షిక బడ్జెట్ ఉంది. కీలక రంగాలైన విద్య,వైద్యం రంగాల సమస్యల పరిష్కారం, నిరుద్యోగ నిర్మూలన కోసం ప్రత్యేక దృష్టి నిలపటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఉత్పత్తిని పెంచి ఉపాధి కల్పించి ఉద్యోగాలు ఇవ్వటంలో విఫలమైన గత పాలకుల బాటలోనే నేటి పాలన సాగబోతుందనేది మరోసారి స్పష్టం అవుతుంది. నిరుద్యోగ భృతి, మోటారు రంగ సమస్యలను పట్టించుకోలేదు. వ్యవసాయం,పారిశ్రామిక అభివృద్ధి కోసం భవిష్యత్ ను దుష్టిలో పెట్టుకున్న ప్రణాళికలు లేవు. ఘనమైన అంకెల ప్రకటనతో కీలక రంగాలను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్ లో ప్రాధాన్యత రంగాలను గుర్తించి కేటాయింపులు పెంచాలి. గ్రామీణ పట్టణ పేద ప్రజలకు విద్య,వైద్యం ఉపాధి అందని ద్రాక్షల మారుతుంది. లోపాలను సరి చేస్తూ కేటాయింపులలో మార్పులు చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ చూసిస్తున్నది....కొత్తపల్లి రవి.. సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి.

# రాజీవ్ యువ వికాస పథకం

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 19 తరంగాలు :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం లో భాగంగా అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు 400000/- వరకు ఆర్థిక సహాయం అందిస్తోంది..దీనిలో కనీసం 60 % -80% సబ్సిడీ కూడా అందిస్తోంది..

**దరఖాస్తు కు కావాల్సినవి**

1. ఆధార్
2. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి (అన్ని కులాల వారికి )
3. పాన్ కార్డు
4. పాస్ ఫోటో
5. లబ్ధిదారుడి ఫోన్ నంబర్

ముఖ్య సూచన : ఒక రేషన్ కార్డులోని సభ్యులలో ఒకరికి మాత్రమే అవకాశం కలదు..

**ఉపాధి అంశాలు :**

ఏ.వ్యవసాయ అంశాలు
1.ఎద్దుల బండ్లు
2.ఆయిల్ ఇంజిన్
3.పంప్ సెట్
4.ఎయిర్ కంప్రెషర్
5.పత్తి సేకరణ యంత్రం
6.వేరుషనగ మిషన్
7.వర్మీ కంపోస్ట్
8. ఆయిల్ ఫామ్ పంట

**ఏ.పశుపోషణ**
1. గేదెలు
2. ఆవులు
3. డైరీ ఫారం
4. కోడిగుడ్ల వ్యాపారం
5. చేపల వ్యాపారం
6. మేకల పెంపకం
7. పాల వ్యాపారం
8. పౌల్ట్రీ ఫారం
9. గొర్రెల పెంపకం

**ఏ. సొంత వ్యాపారం**
1. ఎయిర్ కూలర్ల వ్యాపారం
2. స్టీల్ సామాన్ల వ్యాపారం
3. ఆటోమొబైల్ షాపు
4. బేకరీ షాపు
5. గాజుల దుకాణం
6. హెయిర్ కటింగ్ షాపు
7. బుట్టల తయారీ షాపు
8. బ్యూటీ పార్లర్ షాపు
9. జనరల్ స్టోర్
10. ఇటుకలు తయారీ వ్యాపారం
11. డిష్ టీవీ ల ఏర్పాటు
12. వడ్రంగి షాపు
13. సీసీ కెమెరాల రిపేర్ షాప్
14. ఎలక్ట్రిక్ షాపు
15. ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ కేంద్రం వైరింగ్ కేంద్రం
16. మగ్గం టైలరింగ్
17. చెప్పులు అమ్మే దుకాణం
18. పండ్ల వ్యాపార కేంద్రం
19. పండ్ల రసాల దుకాణం
20. బట్టల దుకాణం
21. కిరాణం జనరల్ స్టోర్
22. జనరేటర్ షాప్
23. గిఫ్ట్ ఆర్టికల్ షాప్
24. బంగారు నగల దుకాణం
25. పిండి గిర్ని కేంద్రం
26. హొటల్ ఏర్పాటు
27. ఐస్ క్రీమ్ పార్లర్ ఏర్పాటు
28. ఐరన్ బిజినెస్
29. లేడీస్ కార్నర్
30. లాండ్రీ షాపు డ్రై క్లీనింగ్
31. పేపర్ ప్లేట్ల తయారీ
32. లైట్స్ డెకరేషన్ సౌండ్ సిస్టం
33. అగరబత్తుల తయారీ
34. మినీ సూపర్ బజార్
35. మెడికల్ అండ్ జనరల్ స్టోర్
36. ఆటో టిఫిన్ సెంటర్
37. మోటార్ మెకానిక్
38. మోటార్ అండ్ పైప్ లైన్
39. మటన్ షాపు
40. పాన్ షాపు
41. పేపర్ బ్యాగుల తయారీ
42. ఫోటో అండ్ వీడియో షాపు
43. పిండి గిర్ని
44. ఫిల్టర్ వాటర్ కేంద్రం
45. రెడీమేడ్ బట్టల దుకాణం
46. చీరల వ్యాపారం
47. స్లాబ్ కటింగ్ మిషన్
48. స్ప్రే పెయింటింగ్ మిషన్
49. స్టీల్ అండ్ సిమెంట్
50. స్టిచింగ్ మిషన్
51. సప్లయర్స్ షాపు
52. మిఠాయిల షాపు
53. టైలరింగ్
54. వెల్డింగ్ షాపు
55. వాటర్ సర్వీసింగ్ సెంటర్
56. కూరగాయల వ్యాపార షాపు
57. టిఫిన్ అండ్ టీ షాప్
58. టీవీ మెకానిక్ షాప్
59. సెల్ ఫోన్ రిపేర్ షాప్
60. సిమెంటు ఐరన్ షాపు
61. సెంట్రింగ్ పరికరాల షాపు
62. చెప్పుల తయారీ షాపు
63. చికెన్ సెంటర్
64. బట్టల వ్యాపారం
65. కాఫీ హొటల్
66. కాంక్రీట్ మిల్లర్స్ పరికరాలు
67. కూల్ డ్రింక్ షాప్
68. క్రేన్
69. క్రరీస్ పాయింట్
70. సైకిల్ మెకానిక్
71. వ్యాధి నిర్ధారణ కేంద్రాల ఏర్పాటు
72. డీజిల్ ఆటో
73. డిజిటల్ కెమెరా షాపు
74. సెటప్ బాక్స్ ల ఏర్పాటు
75. కూరగాయల దుకాణం,

కావున అర్హత, ఆసక్తి కల వారు OBMMS ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsne.cgg.gov.in ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చును. అర్హత ప్రమాణాలు, పథకాలు, ఇతర వివరములు https://tgobmmsne.cgg.gov.in వెబ్ సైటు నందు పొందుపరచబడినవి.'

# రేవంత్ రెడ్డి,మల్లు భట్టి విక్రమార్క చిత్ర పటాలకు పాలాభిషేకం

-పెరుమాండ్ల రామకృష్ణ,బొమ్మతి విక్రం ఆధ్వర్యంలో పాలాభిషేకం

**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ 42% చట్టబద్ధత కల్పించి తెలంగాణ బీసీ లకు న్యాయం జరిగేలా కృషి చేసినందుకు ఎన్నో ఏళ్ళ సుదీర్ఘ పోరాట ఎస్సీ వర్గాలకు అసెంబ్లీలో ఆమోదం తెలిపిన సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం ఈ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్ర పటానికి జిల్లా ఎస్సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామకృష్ణ,జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బొమ్మతి విక్రం మాట్లాడుతూ పకడ్బందీగా కుల గణన పూర్తి చేసి బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య,ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్ర శాసన సభలో బిల్లును ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్. సి డిపార్టుమెంటు



చైర్మన్ డాక్టర్ పి రామకృష్ణ మాట్లడుతూ .. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించి,ఎన్నో ఏళ్ల నుంచి బీసీలు కులగణన విషయంలో మదన పడుతున్న సమయంలో బీసీ బిల్లును ప్రవేశపెట్టి 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎస్సీ వర్గీకరణ లో ప్రత్యేకమైన చొరవ చూపినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ,స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు చెప్పారు.గతంలోనూ కడియం శ్రీహరి ప్రత్యేమైన కీలకపాత్ర పోషించారు అదే తరహాలో ఇప్పుడు కూడా కీలక పాత్ర పోషించి ఎస్సీ వర్గీకరణ అయ్యేంతవరకు అహర్నిశలు శ్రమించినందుకు ఎస్సీ సామాజిక వర్గం తరపున ప్రతేఖ్యమైన కృతజ్ఞతలు తెలిపారు.సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్,మంత్రులు,ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ఇప్పుడు నిలువెత్తు నిదర్శనం ఇటు బీసీలకు,ఎస్సీలకు సామాజిక న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో జరగడం చాలా ఆనందంగా ఉంది గత పదేళ్లుగా బీఆర్ ఎస్ పాలనలో ఎస్సీలు,బీసీలు ఎంతగానో అరి గోస పడి,బిఆర్ఎస్ అహంకారానికి బలయ్యారని ప్రభుత్వం తరపున వచ్చే ఫలాలను అందుకోలేకపోయారని,ఉద్యోగ అవకాశాలు లేక ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడ్డారు. అప్పుడు జరగని సామాజిక న్యాయం ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎస్సీలకు,బీసీలకు సామాజిక న్యాయం జరిగిందని ముందు తరాలకు రేవంత్ రెడ్డి అందించిన గొప్ప వరమని రామకృష్ణ చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ తోట వెంకన్న కార్పొరేట్ పోతుల శ్రీమాన్,బీసీ సెల్ అధ్యక్షులు బొమ్మతి విక్రం,కొండుక ప్రదీప్ కుమార్,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ,జిల్లా నాయకులు వల్లాల జగన్ గౌడ్,జిల్లా ఎస్సీ డిపార్టెంట్ ఉపాధ్యక్షులు రణధీర్,భాస్కర్, వినయ్ కుమార్, ఎర్ర మహేందర్,కిరణ్,మేరీ,సుకన్య, తాళ్లపెల్లి సుధాకర్, ఈర మహేందర్,గొర్రె మహేందర్, జయరాం, సుజాత,సుగుణ,ఝాన్సీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
పోచంపల్లి ఫౌండేషన్,ఏపీఎల్ హెల్త్ కేర్ వారి ఆర్థిక సాయం తో సెంటర్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ వారి నిర్వహణలో మహిళలకు గతంలో ఉచిత శిక్షణ ఇచ్చిననేపథ్యంలో....బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో బుధవారం రోజున ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ చీఫ్ విప్ బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్,మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై 378 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్లుఅందజేశారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ **భాస్కర్ గారు మాట్లాడుతూ...**
మహిళల అభ్యున్నతి కోసం, ఆర్థికాభివృద్ధి కోసం కుట్టు మిషన్లను పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించడం జరుగుతోందని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ తర్వాత వరంగల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది, కేసీఆర్ వరంగల్ కి టెక్స్ టైల్స్ పార్కును తీసుకొచ్చారు.మహిళలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడానికి నగరంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించడం జరిగింది.ఎన్నికలకు ముందు కుట్టు మిషన్లను పంపిణీ చేయాలని అనుకున్నాం.కానీ నేడు పంపిణీ చేస్తున్నాం.మహిళలకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటాం.... ఆపదలో ఆదుకుంటాం.వచ్చే నెల 27వ తేదీన జరిగే బి ఆర్ ఎస్ సభకు అధిక



సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని కోరారు.

**ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...**
45 రోజుల పాటు మహిళలకు ఉచితంగా భోజన వసతితో శిక్షణ ఇచ్చాం.ఒకరి మీద ఆధారపడకుండా మహిళలు వారి కాళ్ల మీద వారు మీద నిలబడాలి.అధికారంలో లేకున్నా ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తున్నాం.ఈ సర్టిఫికెట్స్ తో టెక్స్ టైల్ పార్క్ లో ఉద్యోగాలు పొందవచ్చు.ఇప్పటి వరకు 6వేల మందికి కుట్టు మిషన్లు అందించాం.. రానున్న రోజుల్లో మరో 3వేల కుట్టు మిషన్లు అందిస్తాం.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న ఏ ఒక్క పథకానికి బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.

**మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...**
బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి,సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు.ఈ కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.టెక్స్ టైల్ పార్క్ ను కాంగ్రెస్ పార్టీ విస్మరించింది.... పెద్దపెద్ద కంపెనీలకు ప్రోత్సాహకలు తగ్గిపోయాయి.మహిళలకు ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదు.మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు శాసనసభలో ఆమోదం

**-బీసీ సంక్షేమ సంఘం పోరాట ఫలితమే**
**-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్**

**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,స్థానిక ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు .జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్యా,ఉద్యోగ,రాజకీయ, సామాజిక ,వ్యాపార,వాణిజ్య రంగాల్లో సమానమైన వాటా దక్కాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనన్న నేతృత్వంలో గత కొన్ని దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా,రాష్ట్ర వ్యాప్తంగా బీసీలంతా ఏకమై ఉద్యమాలు,పోరాటాలు చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో యాత్రలో భాగంగా తెలంగాణకు విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే జనగణనలో కులగణన చేపట్టి బీసీలకు చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పిస్తామని హామీనిచ్చారని,అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ,స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి...అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి బీసీలకు న్యాయం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కులగణన చేపట్టి బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదింప చేసినందుకు బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో హన్మకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ,ఆయన మాటకు కట్టుబడి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బీసీ శాఖ మత్తులు పొన్నం ప్రభాకర్ గౌడ్ లు బిల్లు ప్రవేశపెట్టిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు లేని కారణంగా బీసీలు అన్ని రంగాల్లో వివక్షతకు గురై,వెనుకబడి పోతున్నారని,జనాభాలో 10 శాతం లేని అగ్రవర్ణ కులాలు అన్ని రంగాలను ఆక్రమించుకొని బీసీలను బానిసలుగా మార్చుతున్న తరుణంలో గత కొన్ని దశాబ్దాలుగా బీసీల హక్కులకై బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేత జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్న తరుణంలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించి బీసీలకు రిజర్వేషన్లను కల్పించేందుకు ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల కోటాలో, విద్యా,ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని, ఇదే తరహాలో కేంద్ర ప్రభుత్వంపై జనగణనలో కులగణన జరిగేలా ఒత్తిడి తెచ్చి చట్టసభల్లో రిజర్వేషన్లు బీసీల జనాభా ప్రాతిపదికల దక్కాలంటే పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి ఆమోదింప చేసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిజెపి,బీఆర్ఎస్ అధినాయకత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్ల యాదవ్,బచ్చు ఆనందం,తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసాగోని అశోక్, మారగోని రవి,అరేగంటే నాగరాజు,తమ్మేలా శోభరాణి, సులోచన,ప్రమోద,పంజలా మధు గౌడ్,మేర్గు శంకర్,సుమన్




## పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు

**-బడ్జెట్ కాగితాల్లోనే పెంచుతూ ఖర్చును తుంచుతారా......**
**-కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి...టి స్కైలాబ్ బాబు.**




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 19 తరంగాలు :**
నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.బుధవారం మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవన్ లో కెవిపిఎస్ జిల్లా స్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లాఉపాధ్యక్షులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగింది.ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరంలో 3.04965 కోట్ల రూ. లతో నేడు బడ్జెట్ పెట్టిందని షెడ్యూల్డ్ కులాల సంక్షేమం క్రింద 40.232 కోట్ల రూ. లు కేటాయించిందని ఈ బడ్జెట్ ప్రతి ఏటా కాగితాల్లోనే అంకెలు పెరుగుతున్నాయని ఖర్చు మాత్రం తుంచుతున్నారని విమర్శించారు బడ్జెట్లో కేటాయించిన ప్రతి పైసలు దళిత సంక్షేమం కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు గత ఏడాది ఖర్చు చేయని బడ్జెట్లో ఈ ఏడాది బడ్జెట్ తో క్యారీ ఫార్వర్డ్ చేసి ఖర్చు చేయాలన్నారు నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హెూటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడం లేదన్నారు ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు. కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు

కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పుపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలో జరిగిన 128 కుల దురహంకార హత్యల్లో బలైన వారందరికీ నివాళు లర్పించారు. కుల దురహంకార హత్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి నల్గొండ జిల్లా కోర్టు మాదిరిగే తీర్పులు రావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా కులాంతర వివాహితులు రక్షణ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు.కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేవీపీఎస్ పోరాటాల ఫలితంగా రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం జస్టిస్ పున్నయ్య కమిషన్ నాటి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు జిల్లాలో కులవివక్ష అంటరానితనంపై ప్రతిఘటన పోరాటాలు నిర్వహించామన్నారు నేటికీ చాప కింద నీరు లాగా కులవివక్ష కొనసాగుతుందని ఈ వివక్షను రూపుమాపడానికి నేటి చదువుకున్న విద్యావంతులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు నూటికి 55 శాతం ఉన్న దళిత గిరిజనులు ఈ జిల్లాలో వివక్షకు అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు పూర్తిస్థాయిలో అందరూ సహకరించాలని కోరారు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ జిల్లాలో కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు.జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు సహకరించాలన్నారు

## పెన్షనర్లు ఉద్యోగులను నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్.

**ఎస్ జి పి ఏ టి ఖమ్మం జిల్లా యూనిట్.**





**ఖమ్మం,మార్చి 19 తరంగాలు :**
ఐదు విడతల కరువు భత్యం, మెడికల్ బిల్లులు, పి ఆర్ సి ఉద్యోగ విరమణ బకాయిల గురించి సంవత్సర కాలంగా ఎంతో ఆశతో ఎదురుచూసిన పెన్షనర్లు, ఉద్యోగులను బడ్జెట్ తీవ్ర నిరాశకు గురి చేసిందని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఖమ్మం జిల్లా యూనిట్ తెలిపింది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెన్షనర్లకు ఉద్యోగులకు సంబంధించిన కరువు భత్యం మెడికల్ బిల్లులు ఉద్యోగ విరమణ బకాయిలు చెల్లించేలా పి అర్ సి సత్వరం ప్రకటించి అమలు పరచాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిష పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మార్చి 21 శుక్రవారం రెనోవ నీలిమ హాస్పిటల్స్ వారీ ఇఫ్తార్ విందు కార్యక్రమం



**సనత్ నగర్ ,మార్చి 19 తరంగాలు :**
రెనోవ నీలిమ హాస్పిటల్ రంజాన్ సందర్భంగా మార్చ్ 21శుక్రవారం సాయంత్రం నిర్వహించే ఇఫ్తార్ విందుకు హాజరుకావాలని కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి నీ తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు రేనోవా నీలిమ హాస్పిటల్ సిబ్బంది డా. సాయి మహదేవ్ సురేష్ రెడ్డి విజయ్ బడ్డి ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి నిధుల కేటాయింపులో తీవ్ర అన్యాయం.

**-ప్రజాప్రభుత్వంలో విద్యారంగం అభివృద్ధికి నోచుకోదా?.**
**-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**

**మేడిపల్లి ,మార్చి 19 తరంగాలు :**
తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు 3,04,965 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టగా విద్యారంగానికి కేవలం 23,108 కోట్లు మాత్రమే కేటాయించారని 7.5%నిధులు మాత్రమే విద్యకు కేటాయించిందని , గత బడ్జెట్ కి ఈ బడ్జెట్ కి కేవలం 0.2%నిధులు కేవలం 1816కోట్లు మాత్రమే పెంచారని, ఇవి ఏ మేరకు విద్యారంగ అభివృద్ధికి సరిపోవని, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో విద్యకు 15%నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని కానీ రెండవ బడ్జెట్ కేటాయింపులో కూడా ఆ హామీ మేరకు అయిన నిధులు కేటాయించకపోవడం సరికాదని, బడ్జెట్ ప్రసంగం లో ఉన్నత విద్య బలోపేతం ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధి ఊసే లేదని, ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ప్రతిష్టాత్మకంగా చేస్తున్నామని 11వేల కోట్లు కేటాయించామని చెపుతున్నారని మరి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవి, గురుకులాలు మోడల్ స్కూల్, మైనార్టీ స్కూళ్ళ ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ డిగ్రీ కళాశాలల్లో మౌలిక వసతులకు ప్రత్యేక నిధులు ఊసే ఎత్తకుండా, సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు,అద్దె భవనాల్లో నిర్వహణలో ఉన్న వాటికి కొత్త భవనాల నిర్మాణానికి నిధులు కేటాయింపు పై నిధుల చేయకపోవడం సరికాదని, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలే 8000కోట్లు పెండింగ్ లో ఉన్నాయని వాటి ఊసే లేదని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామని చెప్పారని వాటి గురించి బడ్జెట్ లో ప్రస్తావన లేదని, మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుపై ప్రకటన దానికి నిధుల కేటాయింపు పై బడ్జెట్ లో మాట కూడా లేదని, బిఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిందని నిధుల కేటాయింపు లేదని కాంగ్రెస్ ప్రజా పాలనలో విద్యాశాఖ రేవంత్ రెడ్డి వద్ద ఉంది కాబట్టి నిధులు అధికంగా విద్య శాఖకు వస్తాయని ఆశిస్తే కాంగ్రెస్ కూడా విద్యను నిర్వీర్యం చేసే విధంగా నిధుల కేటాయింపు చేసిందని వెంటనే బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన నిధులను సవరించి విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## గండిమైసమ్మలో తెలంగాణ రుచులు రెస్టారెంట్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారు





**కుత్బుల్లాపూర్ మార్చి 19 తరంగాలు :**
గండిమైసమ్మలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని తెలంగాణ రుచులు రెస్టారెంట్ ను ప్రారంభించారు.అనంతరం శ్రీశైలం గౌడ్ రెస్టారెంట్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపి.. తెలంగాణ రుచులను రుచిచూస్తూ నాయకులతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నేమూరి రాములు గౌడ్ , రాము గౌడ్,సదానందం, కావలి గణేష్, మల్లేష్ యాదవ్, మైసగారి శ్రీనివాస్ , కుమార్ యాదవ్, సాదు యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి రాంచందర్ ని కలిసి శాలువా తో సత్కరించిన కర్కనాగరాజు



**హైదరాబాద్ మార్చి 19 తరంగాలు :**
జాతీయ యస్సీ కమిషన్ మెంబెర్ వడ్డేపల్లి రాంచందర్ ని కలిసిన కర్కనాగరాజు హైదరాబాద్ కు వచ్చిన జాతీయ యస్సీ కమిషన్ మెంబెర్ వడ్డేపల్లి రాంచందర్ ని దిల్ కుశ గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించిన గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజనసంగం అధ్యక్షులు కర్కనాగరాజు. నగరం లో దళితులు దళిత కార్మికులు ఎదురుకుంటున్న సమస్యల పై వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమం లో హెచ్.ఎ.ల్ దళిత నాయకులు పి.నవీన్ కుమార్, డి. వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అస్తవ్యస్థంగా గ్రామ పంచాయితీ పాలన




**మోత్కూరు మార్చి 19 తరంగాలు :**
సర్పంచ్ ల పాలన ముగిసి సంవత్సరం గడచినప్పటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాలలో సమస్యలు పేరుకు పోయాయని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం రోజున సిపిఎం పార్టీ పోరుబాటలో భాగంగా మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ ప్రత్యేక అధికారి కీర్తి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గ్రామంలో ఎస్సీ కాలనీ అనుకోని ఉన్న బృందావన్ కాల్వ చెత్త కంప చెట్లతో ప్లాస్టిక్ వ్యర్థాలతో కూరుకు పోయిందని, గ్రామంలోని రైతు వేదికలో నీటి వసతి, వాష్ రూమ్, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, వృద్దులు, వికలాంగులు, కొత్త పెంక్షన్ కోసం ఎదిరిచుస్తున్నారని, ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వెంటనే మంజూరు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, కురిమేటి యాదయ్య, దొండ నాగరాజు, మెతుకు సాయిలు, కురిమేటి సోమయ్య,అన్నవరం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యంపై స్పెషల్ కేర్





**-పోషకాహారం లోపంతో బాధపడే చిన్నారులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.**
**-భావిపౌరులుగా ఎదగాల్సిన పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది**
**-ఆరోగ్య కేంద్రాలుగా మారిన అంగన్‌వాడీలు ఎత్తు, బరువుకు తగ్గట్టు పోషకాహారం అందజేత**
**-మహబూబాబాద్ జిల్లా సిడిపీవో శిరీష**

**కేసముద్రం, మార్చి 19, (తరంగాలు)**
కేసముద్రం మండలంలో బుధవారం వెలుగు ఆఫీస్ లో అంగన్వాడి టీచర్లకు మీటింగ్ కి మహబూబాబాద్ జిల్లా సిడిపివో శిరీష,పాల్గొని మాట్లాడుతూ పోషకాహార లోపం చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ పోషకాహారం లోపంతో బాధపడే చిన్నారులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. భావిపౌరులుగా ఎదగాల్సిన పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది. వయస్సుకు తగిన బరువు, ఎత్తు ఉండేలా పోషకాహారాన్ని అందజేస్తున్నది. ఇందుకోసం ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు సంబంధించిన ప్రత్యేక హెల్త్ ప్రొఫైల్‌ను తయారుచేస్తున్నది. పోషకాహార లోపం ఉన్నవారిని గుర్తించి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. చిన్నారుల హెల్త్ ప్రొఫైల్ కోసం అంగన్‌వాడీ కేంద్రాలకు పర్యవేక్షణ కార్డులను అందజేసింది. వాటిలో ఎప్పటికప్పుడు పిల్లల వివరాలను పొందుపరిచి తల్లిదండ్రులకు అందజేస్తున్నారు. తల్లిదండ్రుల వద్ద ఆరోగ్య సమాచారంఅంగన్‌వాడీ చిన్నారుల ఆరోగ్య పరిస్థితి గతంలో వారు తల్లిదండ్రులకు తెలిసేది కాదు. ప్రభుత్వం హెల్త్ ప్రొఫైల్‌కార్డులు అందించడం ద్వారా ఎప్పటికప్పుడు చిన్నారుల ఆరోగ్య సమస్యలపై తల్లిదండ్రులకు తెలిసే అవకాశం కలిగింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు గుడ్లు, పాలు, బాలామృతం, స్నాక్స్‌తోపాటు పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారంతో చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదుగుతున్నారు. కొంతమంది చిన్నారుల్లో పోషకాహార లోపం కనిపిస్తుండడంతో హెల్త్ ప్రొఫైల్‌కార్డులో వారి వ్యక్తిగత సమాచారం నమోదు చేస్తున్నారు. తద్వారా వారి ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు అదనంగా పోషకాహారం అందిస్తున్నారు. పర్యవేక్షణ కార్డు ద్వారా ఏంచేస్తారంటే ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో 0–5 సంవత్సరాల చిన్నారుల బరువు, ఎత్తు, భుజం చుట్టుకొలత ప్రతి నెలా కార్డులో నమోదు చేస్తారు.చిన్నారి పేరు, తండ్రి పేరు, పుట్టినప్పుడు చిన్నారి బరువు, అంగన్‌వాడీ కేంద్రం పేరు, చిరునామా కార్డులో నమోదు చేసి ఫొటో అతికిస్తారు.కార్డులో ఆకుపచ్చ రంగు సాధారణ స్థాయి, పసుపు రంగు తక్కువ పోషణలోపం, ఎరుపు రంగు తీవ్ర పోషణ లోపాన్ని సూచిస్తాయి. దాని ప్రకారం చిన్నారికి తగిన పోషకాహారం అందిస్తారు.
షెడ్యూల్ ప్రకారం వ్యాధి నిరోధక టీకాలు, నులిపురుగుల మాత్రలు, ఐరన్‌ఫోలిక్, విటమిన్ ఏ, యాంటి బయోటిక్ మందులు అందిస్తారు.ప్రతి నెలా కార్డులో నమోదు చేస్తాం..అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారుల ఎత్తు, బరువు, చుట్టుకొలతలను వారి ఆరోగ్య సమాచారం కార్డులో నమోదు చేసి పెరుగుదల, పర్యవేక్షణకార్డులు తల్లిదండ్రులకు అందజేస్తాం. ప్రతి నెల 1 నుంచి 5వ తేదీ లోపు చిన్నారుల బరువు, ఎత్తు కొలతలు తీసుకుంటాం. చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం కోసం పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలను తల్లిదండ్రులకు వివరిస్తాం.సరైన పోషకాహారం అందిస్తాం..పోషకాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించి వారికి అవసరమైన పోషకాహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తాం. దీనికోసం ప్రతి నెలా చిన్నారుల ఆరోగ్య సమాచారాన్ని కార్డులో నమోదు చేసి వారి తల్లిదండ్రులకు అందజేస్తాం. పిల్లల పెరుగుదలపై అంగన్‌వాడీ టీచర్లు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు. ఎప్పటికప్పుడు చిన్నారుల పెరుగుదలను పరిశీలిస్తాం. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు కే.దుర్గ, ప్రేమజ్యోతి,విజయ, పోషణ అభీయాన్, కోవార్ధనేటర్ హరిషా , అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు..

# వాతావరణం మార్పులకు అనుగుణంగా వేసవికాలం దృష్ట్యా జిల్లాలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి





**-వడదెబ్బ, ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షేత్రాస్థాయిలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో విస్తృత ప్రచారం కలిగించాలి**
**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 19 తరంగాలు:**
ప్రస్తుత వాతావరణ మార్పులకు అనుగుణంగా జిల్లాలో తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి లతో జిల్లాస్థాయి వాతావరణ మార్పుల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఆరోగ్య సూత్రాలు పాటిస్తు వడదెబ్బ నుండి ఎలా చర్యలు తీసుకోవాలనే పూర్తి అవగాహన కార్యక్రమాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా అన్ని సాధనాల ద్వారా విస్తృత ప్రచారం కలిగించి ఎండ నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, మున్సిప ల్, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, వ్యవసాయ కూలీలు, తదితర క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న కూలీలకు సమయం లో మార్పులు చేసి వారికి కావలసిన త్రాగునీరు, ఓఆర్ఎస్ తదితర వసతులు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.జిల్లాలోని పశుసంవర్ధక శాఖ అధికారులు పశు సంపద సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలకు తెలియపరచాలని అన్నారు. అటవీ శాఖ అధికారులు అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ సంబంధిత అధికారులతో సమన్వయ పరచాలని సూచించారు. నిత్యం అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.దాదాపుగా ఉదయం 11 గంటల లోపు వ్యవసాయ మున్సిపల్ గ్రామపంచాయతీ తదితర సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా ఓఆర్ఎస్, తదితర మందులు ముందస్తు గా సిద్ధం చేసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్స్, జన సంద్రాలు కలిగిన ప్రదేశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి ఎండ దెబ్బ వలన ఎవరికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పుల నివేదిక ప్రతినిత్యం జిల్లా అధికారులు సంబంధిత సిబ్బందికి తెలియపరచాలని సూచించారు.ఈ సమావేశం అనంతరం ఎండ దెబ్బ నివారణ చర్యలు తీసుకోవలసిన జాగ్రత్తలపై కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డి ఏ ఓ విజయనిర్మల, ఉద్యానవ, శాఖ అధికారి మరియన్న, ఉప వైద్యాధికారిని డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు శాంతి కుమార్, రవీందర్, నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.